https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే చాటింపు

సారథ్యంలో

తెలంగాణ దిన పత్రిక



హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 42 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ గురువారం,నవంబర్,12, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

కేంద్ర కేబినెట్ కీలక ప్రకటన..

ఎరువుల సబ్సిడీకి భారీగా నిధులు

న్యూఢిల్లీ,నవంబర్,11 :ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం (కేబినెట్) పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో వ్యవసాయ రంగానికి అండగా నిలవడంతో పాటు పారిశ్రామికాభివృద్ధి, స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు భారీ ఎత్తున నిధులను మంజూరు చేస్తూ మంత్రివర్గం కీలక ప్రకటన చేసింది. 2026-27 రబీ సీజన్‌కు (అక్టోబర్ 1, 2026 నుండి మార్చి 31, 2027 వరకు) సంబంధించి ఫాస్ఫేట్, పొటాషియం (పీ&కే) ఎరువులపై పోషకాధారిత సబ్సిడీ రేట్లను కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దీని కోసం అంచనా బడ్జెట్‌గా సుమారు రూ.62,370.02 కోట్లను కేటాయించింది. గత 2025-26 రబీ సీజన్‌లో ఎరువుల సబ్సిడీ బడ్జెట్ రూ.37,952.29 కోట్లుగా ఉండగా, ఈసారి అంతకంటే సుమారు రూ.24,417.73 కోట్లు అదనంగా కేటాయించడం విశేషం. యూరియా, డీఏపీ, ఎంఓపీ , సల్ఫర్ తదితర ఎరువులు మరియు ముడి పదార్థాల అంతర్జాతీయ ధరల హెచ్చుతగ్గులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ రాయితీ రేట్లను హేతుబద్ధీకరించింది. 2010 ఏప్రిల్ 1 నుండి అమల్లో ఉన్న ఎన్‌బీఎస్ పథకం కింద, ఎరువుల తయారీదారులు మరియు దిగుమతిదారుల ద్వారా డీఏపీ, ఎన్‌పీకేఎస్) గ్రేడ్‌లతో సహా 28 రకాల పీ&కే ఎరువులను రైతులకు అత్యంత చౌకగా, సరసమైన ధరలకు అందించడమే లక్ష్యంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఆమోదించిన



రేట్ల ప్రకారం ఎరువుల కంపెనీలకు ప్రభుత్వం నేరుగా రాయితీని చెల్లించనుంది. వ్యవసాయ రంగంతో పాటు దేశంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కేబినెట్ మరో రెండు ముఖ్య నిర్ణయాలు తీసుకుంది. ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా పారిశ్రామికవేత్తలకు అండగా నిలిచే ‘స్టాండప్ ఇండియా’ పథకం కింద రుణాల మంజూరు కోసం రూ.4,111 కోట్లను కేబినెట్ ఆమోదించింది. అదేవిధంగా సూక్ష్మ, చిన్న తరహా సంస్థల బలోపేతం కోసం, వాటికి సులభతరంగా రుణాలు అందించేందుకు రూ.5,000 కోట్ల నిధులను మంజూరు చేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

కాంగ్రెస్, బీజేపీతో నాకు సంబంధం లేదు..

సోనియా పుస్తకంపై అన్నా హజారే కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,నవంబర్,11 :2011లో తన నేతృత్వంలో సాగిన అవినీతి వ్యతిరేక ఉద్యమంపై సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలను సామాజిక కార్యకర్త అన్నా హజారే తప్పుబట్టారు. రాజకీయ పార్టీల గురించి కాకుండా దేశం, సమాజం పరిస్థితులపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. తనకు కాంగ్రెస్, బీజేపీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సోనియా గాంధీ ఇటీవల రాసిన ‘బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్’ పుస్తకంలో అన్నా హజారే ఉద్యమాన్ని ప్రస్తావించారు. 2011లో ఆయన నేతృత్వంలో సాగిన ‘ఇండియా ఎగైనెస్ట్ కరప్షన్’ ఉద్యమానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ నుంచి తెరవెనక మద్దతు లభించిందని ఆ ఉద్యమంలో పాల్గొన్న కొందరు ప్రముఖులు తర్వాత చెప్పినట్లు ఆమె పేర్కొన్నారు. భారీ ప్రచారం నడుమ అన్నా హజారే ఢిల్లీకి వచ్చి నిరాహార దీక్ష చేపట్టారని రాశారు. ఈ ఉద్యమం కారణంగా అప్పటి యూపీఏ ప్రభుత్వం, కాంగ్రెస్ ఇబ్బందుల్లో పడ్డాయని వివరించారు. యూపీఏ ప్రభుత్వాన్ని గద్దె దించడమే ప్రత్యర్థుల లక్ష్యమని పేర్కొన్నారు. అది నెరవేరిన తర్వాత అన్నా హజారే గురించి ఎవరూ మాట్లాడలేదని ఆమె తన పుస్తకంలో రాశారు. ఈ వ్యాఖ్యలపై బుధవారం మహారాష్ట్రలోని అహిల్యానగర్‌లో అన్నా హజారే స్పందించారు. తన ఉద్యమం కారణంగా ఆర్ఎస్ఎస్, బీజేపీకి చెందిన పలువురు కూడా పదవులు కోల్పోయాని వ్యాఖ్యానించారు. తనకు రాజకీయ పార్టీల కంటే సమాజం, దేశ ప్రయోజనాలే ముఖ్యమన్నారు. కరవు సమయంలో బాధితుల కోసం తన పింఛను డబ్బులను ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి అంశాలపై దృష్టి పెట్టి సమాజం కోసం పనిచేయాలని సూచించారు. ఫలాలిచ్చే చెట్టుకే రాళ్ల దెబ్బలు తగులుతాయని హజారే వ్యాఖ్యానించారు. తన జీవితాన్ని సమాజం, దేశం కోసమే అంకితం చేశానన్నారు. విమర్శలను పట్టించుకోకుండా తన బాధ్యతను కొనసాగిస్తానని చెప్పారు. త్వరలో విడుదల కానున్న ‘అన్నా హజారే: గ్రామయోగి’ పుస్తకంలో తన జీవిత విశేషాలు ఉంటాయని వెల్లడించారు.

ఆటో, ఈవీ రంగాల్లో పెట్టుబడులే లక్ష్యం..

పారిశ్రామికవేత్తలతో మంత్రి పొన్నం భేటీ



హైదరాబాద్,నవంబర్,11 :తెలంగాణను ఆటోమొబైల్, ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) పెట్టుబడులకు ప్రధాన కేంద్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. వచ్చే నెలలో జరగనున్న ‘ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026’ను దృష్టిలో ఉంచుకుని ఈ దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఆటో, ఈవీ రంగాల కోసం కొత్తగా ఏర్పాటు చేసినఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తొలి సమావేశం జరిగింది. హైబ్రిడ్ విధానంలో జరిగిన ఈ సమావేశంలో సుమారు 25 మంది ప్రముఖ పారిశ్రామికవేత్తలు, అగ్రశ్రేణి కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆటోమొబైల్ తయారీ, ఎలక్ట్రిక్ వాహనాలు, ఈవీ ఛార్జింగ్ సదుపాయాలు, బ్యాటరీ టెక్నాలజీ, క్లీన్ మొబిలిటీ వంటి రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై ప్రధానంగా చర్చించారు. కొత్త యూనిట్ల ఏర్పాటు, ఇప్పటికే ఉన్న పరిశ్రమల విస్తరణ, విధానపరమైన అవసరాలపై పరిశ్రమ వర్గాల నుంచి మంత్రి సూచనలు కోరారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఈ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు గ్లోబల్ సమ్మిట్‌కు సన్నాహాల్లో భాగంగానే ఈ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలోనే ఆటోమొబైల్, ఈవీ పెట్టుబడులకు తెలంగాణను అగ్రగామి గమ్యస్థానాల్లో ఒకటిగా నిలపడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. సమ్మిట్‌లో ఈ రంగాలపై ప్రత్యేక సెషన్ నిర్వహించేందుకు అవసరమైన కీలక అంశాలను కూడా ఈ సమావేశంలో గుర్తించారు.

80 లక్షల మంది పట్టభద్రులలో

10 లక్షల మంది కూడా ఓటు నమోదు చేసుకోలేదు:

- కవిత ఆందోళన

హైదరాబాద్,నవంబర్,11 :కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని పోరాటాలు చేసినా రాష్ట్రంలో ఎలాంటి మార్పు రాలేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో సర్వమత ప్రార్థనల అనంతరం ఆమె గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ప్రజలు ఓటు ద్వారా ఇచ్చే తీర్పుతోనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో త్వరలోనే 77 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని కవిత తెలిపారు. తెలంగాణలోని 4 కోట్ల జనాభాలో దాదాపు 80 లక్షల మంది వరకు గ్రాడ్యుయేట్లు ఉన్నారని, అయితే అందులో కనీసం 10 లక్షల మంది కూడా ఓటర్లుగా నమోదు చేసుకోకపోవడం బాధాకరమన్నారు. అర్హులైన పట్టభద్రులంతా వెంటనే ఓటు నమోదు చేసుకోవాలని, తమ ఓటు హక్కు ద్వారా కాంగ్రెస్,



బీఆర్ఎస్, బీజేపీలకు తగిన బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ ఏకంగా రూ.200 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధమవుతోందని కవిత ఆరోపించారు. యువత ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, డబ్బులకు అమ్ముడుపోకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసేందుకు తమ పార్టీ అభ్యర్థులకు వీర తిలకం దిద్ది ఎన్నికల యుద్ధరంగంలోకి దించుతున్నామని ఆమె పేర్కొన్నారు.

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై

సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష



అమరావతి,నవంబర్,11 :ఏపీలో సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల ప్రస్తుత పరిస్థితిపై ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రభుత్వం నిర్దేశించుకున్న 36 ప్రాజెక్టులను రాబోయే రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో భాగంగా ఎత్తిపోతల పథకాల మరమ్మతులు, నిర్వహణ, ఇరిగేషన్ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు.
రాష్ట్రంలోని సాగునీటి ఎత్తిపోతల ప్రాజెక్టులన్నింటినీ జలహారతి కార్పొరేషన్ ద్వారా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. దీనివల్ల వాటి నిర్వహణ, పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే, విద్యుత్ రంగానికి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఉన్న తరహాలోనే, జలవనరుల కోసం కూడా ప్రత్యేకంగా ఒక వాటర్ రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేసే అంశంపై అధ్యయనం చేయాలని చంద్రబాబు అధికారులకు సూచించారు.

‘యుగే యుగీ భారత్’ మ్యూజియం..

- రూ. 3,230 కోట్ల ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

- నార్త్, సౌత్ బ్లాక్ భవనాల్లో భారీ మ్యూజియం నిర్మాణం- ప్రపంచంలోనే అతిపెద్ద ప్రదర్శనా స్థలంగా రికార్డు- 2027 ద్వితీయార్ధంలో తొలి గ్యాలరీ ప్రారంభం- ఏడాదికి కోటి మంది సందర్శకుల రాక అంచనా

న్యూఢిల్లీ,నవంబర్,11 :భారతదేశ ఘనమైన చరిత్ర, నాగరికత, సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు సజీవంగా అందించే లక్ష్యంతో ప్రతిపాదించిన బృహత్తర ప్రాజెక్టు ‘యుగే యుగీ భారత్ నేషనల్ మ్యూజియం’ నిర్మాణానికి మార్గం సుగమమైంది. న్యూఢిల్లీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.3,230 కోట్లుగా నిర్ణయించారు. న్యూఢిల్లీలోని రైసినా హిల్స్‌పై రాష్ట్రపతి భవన్‌కు ఇరువైపులా ఉన్న చారిత్రక నార్త్, సౌత్ బ్లాకుల్లో ఈ సరికొత్త జాతీయ మ్యూజియాన్ని ఏర్పాటు చేయనున్నారు. 1912 నుంచి 1931 మధ్య కాలంలో నిర్మించిన ఈ కట్టడాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలు ఇతర నూతన భవనాల్లోకి మారిన తర్వాత, వాటిని ప్రజా సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దుతారు.
ఈ క్రమంలో భవనాల అసలు శైలి, చారిత్రక నిర్మాణ వారసత్వానికి ఎలాంటివిఘాతం కలగకుండా పునరుద్ధరించనున్నారు. ఈ మ్యూజియం ద్వారాభారతదేశ అనాది నాగరికతా ప్రయాణం, వైవిధ్యం, భౌతిక మరియు అభౌతిక వారసత్వాన్ని సమగ్రంగా ప్రదర్శించనున్నారు. అత్యాధునిక ఇమ్మర్సివ్ సాంకేతికత, సందర్శకులను ఆకట్టుకునే ప్రత్యేక థీమాటిక్ గ్యాలరీలతో అంతర్జాతీయ స్థాయి మ్యూజియాలకు ధీటుగా దీనిని రూపొందిస్తున్నారు. పూర్తయిన తర్వాత సుమారు 1,78,509 చదరపు మీటర్ల విస్తీర్ణంతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రదర్శనా స్థలం (డిస్‌ప్లే ఏరియా) కలిగిన మ్యూజియంగా ఇది రికార్డు సృష్టించనుంది. ఈ ప్రాజెక్టును 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 వరకు దశలవారీగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా మొదటి పబ్లిక్‌గ్యాలరీ అయిన ‘అడోర్న్‌మెంట్’ను నార్త్ బ్లాక్‌లో



2027 ద్వితీయార్ధంలో సందర్శకులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ మ్యూజియాన్ని ఏటా దాదాపు ఒక కోటి మందికి పైగా సందర్శిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. కేబినెట్ ఆమోదించిన రూ.3,230కోట్ల నిధులను గ్యాలరీలఅభివృద్ధి, ప్రాచీన వస్తువుల భద్రత, పరిరక్షణ, సందర్శకుల సౌకర్యాలు, ల్యాండ్‌స్కేపింగ్, ఇంటెలిజెంట్ బిల్డింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, అధునాతన మౌలిక వసతుల కల్పన కోసం వినియోగిస్తారు. భవిష్యత్తులో టికెట్ల విక్రయాలు, ఆహార మరియు పానీయాల విభాగాలు, ప్రత్యేక కార్యక్రమాల వేదికల అద్దెలు, డిజిటల్ అనుభవాలు, గైడెడ్ టూర్లు మరియు ప్రత్యేక రిటైల్ ఔట్‌లెట్ల ద్వారా మ్యూజియానికి అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకోనున్నారు. ఈ ప్రాజెక్టును ప్రధాని నరేంద్ర మోదీ 2023 మే 18న తొలిసారిగా ప్రకటించగా, 2026 జూలై 27న పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు దీనికి ప్రాథమిక అనుమతులు మంజూరు చేసింది. తాజా కేబినెట్ ఆమోదంతో పనులు మరింత వేగవంతం కానున్నాయి.

‘సర్’ పేరుతో మోదీ సర్కార్ ఓట్లను తొలగిస్తోంది

స్కాలర్‌షిప్‌లపై కూడా బీజేపీ రాజకీయం

కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యావ్యవస్థకు పెద్దపీట....: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, నవంబరు 11 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ సర్కారుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీలకు 4% రిజర్వేషన్ తొలగించాలంటున్న బీజేపీ నేతలు.. గుజరాత్‌లో ఎందుకు తొలగించడం లేదు? అని ప్రశ్నించారు. మైనారిటీలకు ఓటు హక్కును దూరం చేయాలని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్ బంజారాభవన్‌లో జాతీయ విద్యా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని, ప్రసంగించారు. సర్ (ప్రత్యేకఓటర్ల సమగ్ర సవరణ) పేరుతో మైనారిటీలు, దళితులు, పేదల ఓట్లను తొలగిస్తున్నారని ఆగ్రహించారు. మైనారిటీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లపై కూడా బీజేపీ రాజకీయం చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. మోదీని గద్దె దించడమే కాంగ్రెస్ లక్ష్యమని పునరుద్ఘాటిం చారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఒక్కటేనని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారని.. మోదీ కాళ్లపై పడింది ఎవరో అందరికీ తెలుసునని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యావ్యవస్థను మౌలానా అబుల్ కలాం ఆజాద్ బలోపేతం చేశారని వ్యాఖ్యానించారు. దేశంలో వర్సిటీలతో పాటు ఐఐటీలను స్థాపించారని ప్రస్తావించారు. ఆనాటి పునాదుల వల్లే ప్రపంచవ్యాప్తంగా భారతీయులు రాణిస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యావ్యవస్థకు పెద్దపీట వేస్తున్నామని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. యువతలో స్కిల్స్ పెంచేందుకు ఐటీఐలను ఏటీసీలుగా మార్చామని గుర్తుచేశారు. మైనారిటీల్లో చాలామంది స్కిల్డ్ యువత ఉన్నారని చెప్పుకొచ్చారు. యువత కోసమే స్కిల్ యూనివర్సిటీని తీసుకువచ్చామని వెల్లడించారు. మైనారిటీలకు విద్యా, ఉద్యోగాల్లో కాంగ్రెస్ 4% రిజర్వేషన్ కల్పించిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

31వ వార్డులో సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



బెల్లంపల్లి (డీకే చాటింపు) బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి సహకారంతో, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 31వ వార్డుకు చెందిన దేవరకొండ మల్లేష్ మరియు కోట లక్ష్మీబాయి లకు వైద్య చికిత్స నిమిత్తం రూ.60,000 ఉ రూ 34000 ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను అందజేశారు.బుధవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేతుల మీదుగా, బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గెల్లి రాజలింగు , మాజీ పట్టణ ఉపాధ్యక్షులు లెంకల శ్రీనివాస్ , కాంగ్రెస్ నాయకులు నెల్లి రమేష్ ,మరియు 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గెల్లి రమాకాంత్ సమక్షంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం అభినందనీయమని, ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తున్న గౌరవ ఎమ్మెల్యేకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కిషోర్,వేణు ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత

-పక్షం రోజులకోసారి ప్రణామ్ డే కేర్ సెంటర్‌లో సీనియర్ సిటిజన్ల కేసుల విచారణ చేపట్టాలి... -ఉచిత వైద్య శిబిరం నిర్వహించాలి... -కంటి చూపుతో ఇబ్బంది పడుతున్న వృద్ధులను హైదరాబాద్ సరోజన్ దేవి కంటి ఆస్పత్రికి తరలించి ఆపరేషన్ చేయించాలి... -డే కేర్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్...





నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట పట్టణంలోని పాత ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ ని. హెచ్.ప్రియాంక సందర్శించారు.సెంటర్లో వృద్ధులకు కల్పిస్తున్న సౌకర్యాలు,భోజన వసతులు ,ఆరోగ్య సంరక్షణ,వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా డే కేర్ సెంటర్‌లోని వృద్ధులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న భోజన సదుపాయాలు,వైద్య సేవలు, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వారి ఆరోగ్య సంరక్షణతో పాటు సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల పోషణ సంక్షేమ చట్టం కింద నమోదైన పెండింగ్ కేసుల వివరాలను అధికారులతో సమీక్షించారు.సీనియర్ సిటిజన్లకు న్యాయపరమైన సేవలు మరింత చేరువ చేయడంతో పాటు,వారి సమస్యలకు సత్వర పరిష్కారం లభించేలా ప్రతి పక్షం రోజులకు ఒకసారి ప్రణామ్ డే కేర్ సెంటర్‌లోనే సీనియర్ సిటిజన్ల కేసులపై విచారణ నిర్వహించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)ను ఆదేశించారు. వృద్ధులు తమ హక్కులను పరిరక్షించుకునేలా, చట్టపరంగా వారికి కల్పించిన సౌకర్యాలు,సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.వృద్ధుల పట్ల గౌరవభావంతో వ్యవహరిస్తూ వారి ఆరోగ్యం,భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. వృద్ధుల సంక్షేమం,హక్కుల పరిరక్షణ వారికి సకాలంలో న్యాయం అందించడం ప్రభుత్వ ప్రాధాన్యతల్లో భాగమని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.అలాగే డే కేర్ సెంటర్లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని,కంటి చూపు సమస్యతో ఇబ్బందులు పడుతున్న వృద్ధులను హైదరాబాద్ సరోజినిదేవి కంటి ఆస్పత్రికి తరలించి కంటి ఆపరేషన్ చేయించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ కు సూచించారు.అనంతరం పక్కనే ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ అందుతున్న వైద్య సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్,డే కేర్ సెంటర్ పర్యవేక్షకుడు సాయి, సిబ్బంది పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

-నారాయణపేట బ్రాంచిలో కేకు కట్ చేసి వేడుకలను జరుపుకున్న బ్యాంక్ అధికారులు... -బ్రాంచి మేనేజర్ నరసప్ప ఆధ్వర్యంలో కేకు కటింగ్...





నారాయణపేట,(డీకే చాటింపు): యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన108వ వ్యవస్థాపక దినోత్సవాన్ని బుధవారం నారాయణపేట బ్రాంచిలో ఘనంగా జరుపుకున్నారు. 1919 నవంబర్ 11న,ముంబైలో ప్రారంభమైన ఈ బ్యాంకు, దేశ ఆర్థిక ప్రగతిలో, వినియోగదారుల సేవలో 107 సంవత్సరాలు పూర్తి చేసుకుని108 వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. 108వ వార్షికోత్సవం సందర్భంగా నారాయణపేట బ్రాంచి మేనేజర్ బి.నరసప్ప ఆధ్వర్యంలో బ్యాంకు సిబ్బంది,ఖాతాదారుల సమక్షంలో కేకు కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బ్యాంకుకు వచ్చిన ఖాతాదారు లందరికీ కేక్ అందించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ గౌతమి,సిబ్బంది ప్రేమ్ సాయి,మౌనిష్,సురేష్ నాయక్ ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ బి.నర్సప్ప మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నారాయణపేట బ్రాంచి అన్ని రంగాలకు రుణాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

అనంతరం బ్రాంచి మేనేజర్ బి.నర్సప్పకు నారాయణపేట మండలం బోయిన్ పల్లి తాండ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ కేకును అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.మీ హాయంలో బ్యాంకు మరింతగా అభివృద్ధి చెందాలని కాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

సిద్దాపూర్‌లో లక్ష్మీ నరసింహస్వామి ఆలయ భూమిపూజలో పాల్గొన్న ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

ఆలయానికి రూ.50 లక్షల నిధులు మంజూరు



ఆర్మూర్ విలేఖరి నవంబర్ 11(డీకే చాటింపు): ఆర్మూర్ నియోజకవర్గ నందిపేట్ మండలం సిద్దాపూర్ గ్రామంలో బుధవారం నాడు జరిగిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ భూమిపూజ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ భూమిపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లా డుతూ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభి వృద్ధికి తన వంతుగా రూ.50 లక్షల నిధులు మంజూరు చేస్తున్నా నని ప్రకటించారు. తాను విద్య, వైద్యం, ఆలయాలు అనే మూడు అంశాలను ప్రధాన ఎజెండాగా పెట్టుకుని పని చేస్తున్నానని తెలి పారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండి గ్రామాన్ని అభి వృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్, ఉప సర్పంచ్ నరేష్, బీజేపీ మండల అధ్యక్షుడు పటేల్ రాజు, కొత్తూరు ప్రవీణ్, ఆరుట్ల రమేష్, గ్రామ సభ్యులు, బీజేపీ నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవనాథ సిద్ధుల గుట్ట చైర్మన్‌గా మానకొండ రవికుమార్ ప్రమాణ స్వీకారం






ఆర్మూర్ విలేఖరి నవంబర్ 11(డీకే చాటింపు):
ఆర్మూర్ పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం నవనాథ సిద్ధుల గుట్ట చైర్మన్‌గా మానకొండ రవికుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది.కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పాల్గొ న్నారు.ఆర్మూర్ సిద్ధుల గుట్ట చైర్మన్‌గా మానకొండ రవికుమార్ (జిమ్మీ రవి) మరియు ఆలయ కమిటీ సభ్యులుగా, ప్రొద్దుటూ రి చరణ్ రెడ్డి హాజరి సతీష్ ,చెందేశి శ్రీనివాస్ కొంతం మంజుల మురళి ప్రమాణ స్వీకారంచేశారు. ముఖ్య సలహాదారులుగా భారత్ గ్యాస్ సుమన్,మల్లయ్య కొడిదేల శంకర్బట్టు సలహాదారులుగా రామా గౌడ్, దున్నాల, గంగా రెడ్డి పడకంటి,చక్రవర్తి నియమితులయ్యారు. కార్యక్రమంలో అతి థులుగా మార చంద్ర మోహన్, సాయి బాబా గౌడ్, మున్సిపల్ చైర్మన్ లహరి రఘు, వైస్ చైర్మన్ పెద్ద కటి పాల్గొ న్నారు.కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చినప్పటి నుండి సిద్ధుల గుట్టలో అభివృద్ధి పనులు నిరంతరం జరుగుతు న్నాయని తెలిపారు. ఇందులో భాగంగా సుమారు 25 లక్షల రూపాయలతో అన్నదాన కార్యక్రమా నికి షెడ్‌ను, రెండు రూములు మరియు ఒక ఆఫీస్ రూమ్‌ను, రెండు మినరల్ వాటర్ ప్లాంట్లను, వాటికి షెడ్‌ను నిర్మించడం జరిగిం దన్నారు. అంతేకాకుండా టూరిజం శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు వచ్చినప్పుడు పెద్ద షెడ్ నిర్మాణానికి 50 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారని, త్వరలోనే దానికి భూమి పూజ చేస్తామన్నారు. అదేవిధంగా రోడ్డు ఎక్కడైతే ఆగి పోయిందో అక్కడి నుండి కోనేరు వరకు సీసీ రోడ్డుకు కూడా త్వరలో భూమి పూజ చేస్తామని భక్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఖాందేశ్ శ్రీనివాస్, జీవన్, సదాశివ్, లింగ గౌడ్, వాసు, వెంకట్ రామ్ రెడ్డి, కౌన్సిలర్లు డార్లింగ్ రమేష్, భూపేందర్, శాల ప్రసాద్, గంగూలీ గౌడ్, నర్మ నవీన్, రేగుళ్ల సత్యం, అజ్జు భాయ్, మురళి, పస్కా నర్సయ్య, శ్రీనివాస్ గౌడ్, ఆర్మూర్ పట్టణ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు,భక్తులు మరి యు నియోజకవర్గ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

30వ రోజుకు చేరుకున్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమ్మె




నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 11 (డీకే చాటింపు):రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పనిచేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు సమ్మె నేటితో 30వ రోజుకు చేరింది ప్రభుత్వం చలించక పోవడం శోచనీయమని అన్నారు. ప్రభుత్వం నుండి అనుకూల పరిస్థితులు వచ్చేవరకు ఐక్యంగా పోరాడుదాం విశాల రాము మురళి సందీప్ వెంకటేష్ గంగాధర్ పుష్ప తదితరులు అన్నారు. సమాన పనికి సమాన వేతనం ప్రసూతి సెలవులు తదితర సమస్యలు పరిష్కరించాలని అందుకు అనుకూలంగా కమిషనర్ స్పందించి ప్రభుత్వానికి నివేదించాలని విజ్ఞప్తి చేశారు.
రాష్ట్ర వ్యాప్తంగా 17,000 మంది ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం పట్ల మందు వైఖరి అవలంభించడం సరైనది కాదని మేము కూడా తెలంగాణ బిడ్డలమే అని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇంకా సమస్యలు తీరకపోవడం పట్ల ఆవేధన వ్యక్తం చేశారు.

ఘనంగా శ్రీ దేశినిచిన్నమల్లయ్య గారి 9వ వర్ధంతి వేడుకలు



చిగురు మామిడి(డీకే చాటింపు) ఈ రోజు చిగురుమామిడి మండలం బొమ్మనా పెల్లి గ్రామం లో సర్గియ శ్రీ దేశిని చిన మల్లయ్య గారి 9 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందే సురేష్ గారు మరియు హుస్నాబాద్-ూవీజ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి గారు తదుపరి వారు మాట్లాడుతూ . కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో జన్మించిన దేశిని చిన మల్లయ్య గారు ఇందుర్తి నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజలకు విశేష సేవలందించారని గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడిగా వెట్టి చాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా, భూ ఆక్రమణలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాల నిర్మాణంలో కీలక పాత్ర పోషించడంతో పాటు కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి దేశిని చిన మల్లయ్య అని కొనియాడారు. ప్రజా ఉద్యమాల ద్వారా సమాజ మార్పు కోసం జీవితాంతం కృషి చేసిన దేశిని చిన మల్లయ్య గారి జీవితం నేటి రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సింగిల్ విండో ఛైర్మన్ చిటుమల్ల రవిందర్ గారు డీసీసీ కార్యదర్శులు ,బాడుకొలు దేవేందర్ రెడ్డి , సంబారి బాబు, సర్పంచులు ఆకవరం భవాని శివప్రసాద్, ఆలువాల శంకర్, సింగిల్ విండో డైరెక్టర్స్ , పోటు మల్లా రెడ్డి ,కూతటి తిరుపతి. మర్రి.శ్రీనివాస్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొయిని వేణు , నవాపెట్ ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు మచమల్ల రమణయ్య , ఎలగందుల లక్ష్మణ్ ,మండల సీనియర్ నాయకులు పచ్చిమట్ల జగన్ ,బొమ్మగని వెంకటేశ్వర్లు ,దోమ శ్రీనివాస్ రెడ్డి, బొమ్మనా పెల్లి వార్డు సభ్యులు సుకోషి పద్మ,మడమడకల రాజిరెడ్డి, మామిడి రాజు, మామిడి శీను, మామిడి రమేష్, నన్నే రాకేష్, సమ్మయ్య, చట్ల శీను, రఘు రాములు, మాచమల్ల కిషోర్, సత్యం, విజ్జగిరి సదానందం, నరసయ్య, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

హైదరాబాద్ లో పూర్తవ్వగానే జిల్లాల్లో

-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 11 (డీకే చాటింపు) రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారు. బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రిని కలిసి, ఇటీవల జరిగిన తమ సంఘ రాష్ట్ర కార్యవర్గ తీర్మానాలతో కూడిన వినతి పత్రాన్ని అందించింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ఇటీవల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు చేసిన సానుకూల ప్రకటనపై తమ సంఘ కార్యవర్గ సమావేశం కృతజ్ఞతలు తెలపడంతో పాటు ఈ ప్రక్రియను వేగవంతం చేసి జర్నలిస్టుల్లో నెలకొన్న ఆందోళనకు తెరదించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసినట్లు విరాహత్ అలీ, రాంనారాయణలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మరో ప్రధాన సమస్య అయిన ఆరోగ్య పథకాన్ని అమలు చేసి, జర్నలిస్టుల ప్రాణాలకు ప్రభుత్వం భద్రతా కల్పించాలని తమ సంఘం చేసిన తీర్మానాన్ని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.
దీనిపై మంత్రి స్పందిస్తూ ముందుగా హైదరాబాద్ లో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, త్వరలోనే ఇళ్ల స్థలాలు అందిస్తామఎన్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే జిల్లాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు చేపడతామని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శికొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.రాజేష్ లు ఉన్నారు.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
గురువారం,నవంబర్,12, 2026

కనుమరుగవుతున్న కట్టడాలు..!

ప్రపంచ సాంస్కృతిక వారసత్వ దినోత్సవం ప్రతి ఏట ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారం గా 1984, జనవరి 7న నాటి భారతదేశ ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్‌గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ – ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు చేయబడింది. దీనికి తోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు 'భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ', 'రాష్ట్ర పురావస్తు శాఖ'లకు బాధ్యతలు అప్పగించ బడ్డాయి. అవి భక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తు శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరమున పరి వ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకుని పోయినా, ఉత్సాహవంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకుల లో అక్కడక్కడ నిక్షిప్తమైయున్న చరిత్ర కొంతవరకు వెలుగులోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్టమొదటి రాజ వంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతము అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. (శ్రీముఖుని కి చెందిన నాణాలను, ధర్మపురి వాస్తవ్యుడైన చారిత్రక పరిశోధకుడు కీర్తిశేషులు సంగనభట్ల నరహరిశర్మ కనుగొన్నాక, శాతవాహన వంశానికి మూల పురుషుడు అనదగిన శ్రీముఖుడు, కోటిలింగాల రాజధానిగా చేసుకొని పరిపాలించాడని రుజువైనాక, చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. క్రీస్తుపూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైన బౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మత మై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడం లో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెనవేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల చత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్టలేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షీ భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజాప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్చామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజకవర్గంలోని పాషా యిగాం బౌద్ధ స్తూపం, ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాతవాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 00 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపాన్ని కి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా "దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం నాగ సింపీ యకాయ, జమజోరాగ బ్రహ్మ లేఖలు, స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం – కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్నపూస అనే ఆచార్యుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 00 జనవరి 1న కరీంనగర్లో ప్రధాన ప్రసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్టమౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 5వ తేదీన నేల కూల్చ బడింది.



అర్బన్ ప్రాంతాలలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం ఫ్లాట్ల కేటాయింపునకు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 10(డీకే చాటింపు): రాష్ట్రంలోని నగర ప్రాంతాల్లో నివసిస్తున్న అర్హులైన నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయా లనే లక్ష్యంతో తెలంగా ణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపట్టి, అందుబాటు ధరల్లో ఫ్లాట్ల కేటా యింపు కోసం దరఖా స్తులను ఆహ్వానిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని నిజామా బాద్ సహా గ్రేటర్ వరంగల్, హనుమకొండ, నల్గొండ, మహ బూబ్ నగర్ మొత్తం ఐదు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలు జరిపి, అర్హులైన వారికి ఫ్లాట్లు కేటాయించాలని నిర్ణ యించిందని అన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ నాగారం ప్రాంతంలో గల ఆర్జీకే కాలనీలో ఇందిరమ్మ టవర్ నిర్మాణం జరిపి 480 ఫ్లాట్ల కేటాయిం పు కోసం అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతోందన్నారు.

ఫ్లాట్ విస్తీర్ణం, ధర, ప్రభుత్వ రాయితీ వివరాలు

ప్రతి ఫ్లాట్ రిజిస్ట్రేషన్ విస్తీర్ణం 512 చదరపు అడుగులుగా నిర్ణయించారని, ఒక్కో ఫ్లాట్‌పై ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందించ నుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. ఫ్లాట్ల నిర్మాణానికి అవసరమైన స్థలం ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. ప్రభుత్వ సబ్సిడీ మినహాయించి, ఒక్కో ఫ్లాట్‌కు లబ్ధిదారుడు తన వాటా రూపంలో రూ.3.50 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని తాత్కాలికంగా నిర్ణ యించారని తెలిపారు.

దరఖాస్తు రుసుము, ఈఎండీ వివరాలు

ఒక్కో దరఖాస్తుకు రూ.100 (తిరిగి చెల్లించబడదు) రుసుము ఉంటుందని, ఈఎండీ / టోకెన్ అడ్వాన్స్ కింద రూ.10,000 చెల్లించా లని అన్నారు. ఫ్లాట్ కేటాయింపు జరగని వారికి ఈఎండీ తిరిగి వాపసు చేస్తారని తెలిపారు. ఫ్లాట్ కేటా యింపు జరిగిన వారికి ఈ మొత్తాన్ని లబ్ధిదా రుడి వాటాలో సర్దు బాటుచేస్తారనిఅన్నారు

అర్హత నిబంధనలు

దరఖాస్తు చేసుకునే వారికి సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడా సొంత ఇల్లు లేదా ప్లాట్ ఉండకూడదని తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షలకు మించకూ డదని, ఫ్లాట్‌ను 10 సంవత్సరాల పాటు విక్రయించడం లేదా అద్దెకు ఇవ్వడం అను మతించబడదని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే బ్యాంకు మార్ట్ గేజ్‌కు అనుమతి ఉంటుందని సూచిం చారు. ఒక కుటుంబం నుంచి ఒకే దరఖాస్తు, ఒకే ఫ్లాట్‌కు మాత్రమే అవకాశం కల్పిస్తారని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసించే వారు మాత్రమే ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులను కలెక్టర్ పేర్కొన్నారు.

చెల్లింపుల విధానం

ఫ్లాట్ కోసం ఎంపిక అయిన లబ్ధిదారులు తమ వాటా మొత్తాన్ని విడతల వారీగా చెల్లిం చాల్సి ఉంటుందని తెలిపారు. తాత్కాలిక కేటాయింపు సమయం లో రూ.1 లక్ష, ఆర్‌సీసీ నిర్మాణం పూర్తయి నప్పుడు రూ.1 లక్ష, ఫినిషింగ్ దశలో రూ.1 లక్ష, నిర్మాణం పూర్తయి ఫ్లాట్ అప్పగించే సమయంలో మిగిలిన మొత్తం వాటాను చెల్లించాలని అన్నారు.

ఎంపిక ప్రక్రియ

అర్హులైన దరఖాస్తు దారులను గుర్తించేం దుకు ముందుగా ఐడీ వెరిఫికేషన్ నిర్వహిస్తా రని, అనంతరం లాటరీ విధానం ద్వారా ఫ్లాట్లు కేటాయించి, ఎంపికైన లబ్ధిదారుల వివరా లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని కలెక్టర్ వివరించారు.

దరఖాస్తు విధానం, చివరి తేదీ

అర్హులైన అభ్యర్థులు సంబంధిత మీ సేవా కేంద్రాల ద్వారా లేదా అధికారిక మీ సేవా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు డిసెంబర్ 05 చివరి తేదీ అని తెలిపారు. మరిన్ని వివరాల కోసం హెల్ప్‌లైన్ నంబర్ 040-24603572 ను సంప్రదించవచ్చని సూచించారు. అర్హులైన నిజామాబాద్ నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కొని నిర్ణీత గడువు లోగా దరఖాస్తు చేసు కోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 11(డీకే చాటింపు): స్వాతంత్ర్య సమర యోధుడు, భారత రత్న,కేంద్ర తొలి విద్యా శాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవా రం సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయ సమావేశ మందిరం(కలెక్టరేట్)లో ఘనంగా నిర్వహిం చారు. అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. ఆయన దేశానికి అందించిన సేవలను వక్తలు గుర్తు చేసుకు న్నారు. దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అదనపు కలెక్టర్ భుజంగరావు కొనియాడారు. 11 ఏళ్లు కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎన లేని సేవలు అందించి, జాతీయ విద్యా విధా నం అమలు చేశార న్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీ యవేత్తగా అనేక సేవ లందించిన బహుభాషా కోవిదుడు, ప్రజ్ఞాశాలి అబుల్ కలాం ఆజాద్ అని కీర్తించారు. ఆయ న మైనార్టీ వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును పుర స్కరించుకుని ప్రతీ సంవత్సరం నవంబర్ 11వ తేదీన ప్రభుత్వం జాతీయ విద్యా దినో త్సవం, మైనార్టీ సంక్షే మ దినోత్సవం నిర్వహి స్తోందని అన్నారు. అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ విద్యా ప్రాముఖ్యతను గుర్తించాలని పిలుపు నిచ్చారు. మహనీయు ల స్ఫూర్తితో వారి ఆశ యాల సాధనకుఅంకి త భావంతో కృషి చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో డీఆర్ఓ గీత, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, వివిధ శాఖల అధికా రులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విద్యా భాండాగారాలు

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా(డీకే చాటింపు): పుస్తక పఠనం ద్వారా ప్రతిఒక్కరూ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సూచించారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం 132-జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లైబ్రరీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లలో సమయాన్ని వృథా చేసుకోకుండా పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయాల ఏర్పాటు ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. 'విద్యాభ్యాసంలో ఆసక్తి ఉండి పేదరికంతో విద్యకు దూరమవుతున్న విద్యార్థులను ప్రోత్సహించి వారు విద్యాభ్యాసాన్ని కొనసాగించేలా తల్లిదండ్రులకు విద్య అవసరాన్ని తెలియజేసేలా పాఠశాల ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేలా సొంత నిధులతో ఇంటర్, ఒకేషనల్, డిగ్రీ కళాశాలలను నిర్మించడం జరిగింది. వాటిని నిరుపేద విద్యార్థులు వినియోగించుకొని ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను చేరాలి' అవి ఎమ్మెల్యే వివేకానంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్, సెక్రెటరీ వసుంధర, ప్రిన్సిపాల్ కమల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ భారీ ధర్నా



(డీకే చాటింపు,నేరెడ్‌మెట్): తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) మల్కాజిగిరి నియోజకవర్గం ఆధ్వర్యంలో నేరెడ్‌మెట్ చౌరస్తా వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారుల కోసం ప్రత్యేక యాప్‌ను తక్షణమే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతిఒక్కరికీ 250గజాల ఇంటి స్థలం,నెలకు 25 వేల రూపాయల గౌరవ వేతనం, అధికారిక గుర్తింపు కార్డు ఇవ్వాలని, అలాగే 100 ఎకరా లలో 'అమరుల స్మృతి వనం' ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే వారం రోజుల్లో ఉద్యమకారుల యాప్‌ను తీసుకురాకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ధర్నా సమయంలో ఉద్యమకారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ,ఉద్యమ గీతాలు ఆలపించి పరిసర ప్రాంతాలను హోరెత్తించారు. ఈ ధర్నాలో జేఏసీ నాయకులు అన్వర్ పటేల్, మోత్కూరు మల్లేష్, బి.ఎన్. జాంబవ్, ఆలకుంట కృష్ణ, రాజు గౌడ్, ఐలయ్య, జి. యాదగిరి, శ్రీశైలం చారి, రవీంద్ర చారి, బండనర్సింగ్, అంకం సతీష్, అమర్, కొప్పుల కృష్ణ, లావణ్య, వి.అరుణ, వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, శ్రీలత,వెంకటేష్, పెంటయ్య, పి.సుశీల, ఏ. సుశీల, పుట్ట విజయ, రేణుక, పి. కమల మరియు పెద్ద సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి పోచమ్మ గుడి అభివృద్ధి పనులు ప్రారంభం...

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గడ్డం వినోద్....



బెల్లంపల్లి (డీకే చాటింపు)ది బెల్లంపల్లి ఎడ్యుకేషన్, కల్చరల్, సోషల్ డెవలప్మెంట్ సొసైటీ వారి సహకారంతో తిలక్ వాకర్స్ అసోసియేషన్ బెల్లంపల్లి వారి ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ దేవాలయ అభివృద్ధి కోసం పనులు ప్రారభించారు. ఈ సందర్భం గా నిర్వహించిన పూజ కార్యక్రమం లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,బెల్లం పల్లి మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ బాబు, లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పోచమ్మ గుడి అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ లు అస్మా, కమల,పద్మ,బెల్లంపల్లి ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ కమిటీ



ప్రతినిధులుగోనెశ్యామ్ సుందర్ రావు, సాగర్ రావు, తేజ్ ప్రకాష్ అగర్వాల్,చిప్ప నరసయ్య ,సిలివేరి నర్సింగంఢతిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రంగ రామన్న, కంటెవాడ నాగేష్ కుమార్, కజ్జం రమేష్, రత్నం రాజన్న,అమ్మవారి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయ వార్షికోత్సవం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య...



బెల్లంపల్లి (డీకే చాటింపు) శాంతిఖని మైన్‌లో శ్రీ మహాలక్ష్మి గణపతి సహిత మైసమ్మ తల్లి 5వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కృష్ణవేణి, తిరుమలవాసు, రమేష్, మైన్ ఫీట్ సెక్రటరీ కిరణ్ , మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ సంపత్, పట్టణ జనరల్ సెక్రెటరీ విజయ్,నాయకులు సుందర్ రావు, శ్రీనివాస్, వెంకటేష్, రమణ,సత్యనారాయణ, శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

14న జెసీ ప్రసాద్ స్మారకోపన్యాసం

(డీకే చాటింపు,నిజామాబాద్): నగరంలోని కోటగల్లీ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ గ్రంథాలయం వద్ద ఈనెల 14న సాయంత్రం 5గంటలకు పీడిఎస్యూ వ్యవస్థాపకులు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ స్మారకోపన్యాసం కార్యక్రమం నిర్వహించనున్నారు."పొద్దు" పత్రిక సంపాదకులు జైస రాందాస్ అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో "సమస్యల సుడిగుండంలో భారత్" అనే అంశంపై ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డి. పాపారావు ఉపన్యసిస్తారు. జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ గ్రంథాలయ ట్రస్టీ ఆకుల పాపయ్య ఆహ్వానీతులుగా, అలాగే ట్రస్ట్ సభ్యులు రామ్మోహన్ రావు, క్రిష్ణ గోపాల్ రావు, వనమాల క్రిష్ణ,వి. సంగం, భూమాగౌడ్ పాల్గొనున్నారు.

భారత్ సమ్మిట్ విజయవంతానికి సహకరించాలి

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

(డీకే చాటింపు,హైదరాబాద్): గత ఏడాది నిర్వహించిన భారత్ సమ్మిట్--2025కు దేశ, విదేశాలకు చెందిన పలువురు ప్రతినిధులు హాజరై విజయవంతం చేశారని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సదస్సులో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు పలువురు జాతీయ నాయకులు, పార్టీ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు పాల్గొన్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం నిర్వహించనున్న భారత్ సమ్మిట్--2కు సుమారు 70 దేశాల నుంచి అంతర్జాతీయ నాయకులు, ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తీసుకురావడంతో పాటు ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, అభివృద్ధి అంశాలపై చర్చలకు ఈ సదస్సు కీలక వేదికగా నిలవనుందని అన్నారు. భారత్ సమ్మిట్‌ను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని పేర్కొంటూ, అన్ని వర్గాల భాగస్వామ్యంతో ఈ సదస్సు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.



ఆ..ఆత్మీయ పలకరింపుతో..! పులకించిన శివన్న సైన్యం

-నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డిల ఆత్మీయతకు... -
చాలా రోజుల తర్వాత ఒకే చోట నుంచి ఆ నేతల ఆత్మీయ పలకరింపును ఆస్వాదించిన వేళ... -
చాలా రోజుల తర్వాత నియోజకవర్గంలోకి అడుగుపెట్టిన ఎమ్మెల్యే...





నారాయణపేట,(డీకే చాటింపు): ఆ నేతల నుంచి..వారికి కావాల్సింది..ఆత్మీయ పలకరింపు..!అపాయ్యత.. అనురాగం..అదే పదివేలు..!ఈ నేపథ్యంలో చాలా రోజుల తర్వాత ఆ ఇరువురు నేతలను వారు ఒకే చోట కలుసుకున్నారు.. ఈ సమయంలో ఆ ఇరువురు నేతలు వారిని ఎంతో ఆత్మీయతో పలకరించడంతో వారు పులికించి పోయారు..! ఆ ఇరువురు నేతలు ఎవరో కాదు సుమా..ఒకరు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, రెండో వారు కుంభం శివకుమార్ రెడ్డి.!



ఆత్మీయ పలకరింపుతో పులకించిపోయిన

వారు ఎవరో కాదండి మొదట్నుంచి ఆ కుటుంబానికి హనుమంతుని మాదిరిగా వెన్నంటి ఉంటున్న శివన్న సైన్యం..!ఈ సైన్యానికి రథసారథి ఎవరో కాదండి నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్..!!

వివరాల్లోకి వెళ్తే...

నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కొన్ని నెలల తర్వాత బుధవారం నియోజకవర్గంలో అడుగుపెట్టారు.హైదరాబాద్ నుంచి వస్తూ మేనమామ, నియోజకవర్గ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డితో కలిసి మన్యం కొండ శ్రీ వెంకటేశ్వర స్వామిని, రాజమూర్ శ్రీ ఆంజనేయ స్వాములను దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అంతకు ముందు వారికి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. కోయిల్ కొండ, నారాయణపేట,మరికల్, ధన్వాడ మండలాల ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.అక్కడినుంచి మరికల్ మండల కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు.భగవత్ సంకల్పంతో ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి పండంటి రెండవ సంతానంతో పార్టీ శ్రేణుల మధ్యకు రావడంతో పెద్ద ఎత్తున ఆ పార్టీ శ్రేణులు అక్కడికి తరలి వెళ్లారు.ఈ సందర్భంగా నారాయణపేటకు చెందిన శివన్న సైన్యం మరికల్ కు వెళ్లి ప్రేమతో ఘన స్వాగతం పలుకుతూ శాలువాలతో సత్కరించారు.ఈ సమయంలోనే ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి వారిని ఎంతో ఆత్మీయతతో పలకరించారు. చాలా రోజుల తర్వాత ఎమ్మెల్యే పలకరింపుకు వారు పులకించిపోయారు.అలాగే కుంభం శివకుమార్ రెడ్డి సైతం శివన్నా సైన్యం సభ్యులను ఆత్మీయగా పలకరించి అలరించారు. దాంతో శివన్న సైన్యం ఆనందానికి అవధుల్లేవని చెప్పవచ్చు..!

ఇద్దరు అధినేతల నుంచి ఆత్మీయ పలకరింపు జరగడంతో శివన్న సైన్యం సంతోషం వెల కట్టలేనిదని చెప్పవచ్చు..! ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డిలను సత్కరించిన వారిలో నారాయణపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్,యువజన నాయకుడు కురువ మనోజ్, బండి ఆనంద్,జరంగ్ రాము, షీలా హర్ష వర్ధన్ రెడ్డి,శివన్నా సైన్యం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ట్రాన్స్ జెండర్లకు లోకల్ బాడీస్ లో రిజర్వేషన్



హైదరాబాద్ : హైదరాబాద్‌తో పాటు తెలంగాణవ్యాప్తంగా నకిలీ హిజ్రాలు, క్రాస్ డ్రెస్సర్లు శుభకార్యాలు, వ్యాపార సంస్థల వద్దకు వెళ్లి బరితెగించి దందాలు చేయడం, అసభ్యకర ప్రవర్తనతో బెదిరించి డబ్బులు వసూలు చేయడంపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. అదే సమయంలో, సమాజంలో వివక్షకు గురవుతున్న నిజమైన ట్రాన్స్‌జెండర్లను నేర మార్గం లేదా భిక్షాటన నుంచి బయటకు తీసి, వారిని గౌరవప్రదమైన వ్యవస్థలో భాగస్వాములను చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. కేవలం పోలీసుల లాఠీలతో శాంతిభద్రతల సమస్యను తీర్చడమే కాకుండా, వారికి రాజకీయ, సామాజిక సాధికారత కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం వేస్తున్న అడుగులు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్నాయి.ట్రాన్స్‌జెండర్ల సాధికారతలో భాగంగా తెలంగాణ అసెంబ్లీ ఇటీవల ఒక విప్లవాత్మక బిల్లుకు ఆమోదముద్ర వేసింది. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం–2019 కి అవసరమైన కీలక సవరణలు చేస్తూ తెలంగాణ మున్సిపాలిటీల సవరణ బిల్లు ను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ నూతన చట్ట సవరణ ప్రకారం.. హైదరాబాద్ నగరానికి సంబంధించి కోర్ అర్బన్ రీజియన్ వెలుపల ఉన్న రాష్ట్రంలోని 9 ప్రధాన మున్సిపల్ కార్పొరేషన్లలో వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, రామగుండం వంటి కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు స్థానిక పాలనలో అవకాశం కల్పిస్తారు. ప్రతి మున్సిపల్ కార్పొరేషన్‌లో ఒక ట్రాన్స్‌జెండర్‌ను కో–ఆప్షన్ సభ్యుడిగా ప్రభుత్వం నేరుగా నామినేట్ చేయనుంది.స్థానిక ప్రభుత్వాల చట్టాల్లో ఒక సామాజిక వర్గానికి, అదీ ప్రత్యేకంగా ట్రాన్స్‌జెండర్లకు కౌన్సిల్స్ లేదా కార్పొరేషన్లలో చట్టబద్ధంగా కో–ఆప్షన్ సభ్యత్వాలు కల్పించడం భారతదేశంలోనే ఇది మొదటిసారి. నిర్ణయాధికారం ఉన్న స్థానిక పాలకమండళ్లలో వారు కూర్చోవడం ద్వారా తమ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న ఆవాస, విద్యా, ఆరోగ్య సమస్యలను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభిస్తుంది. ఉనికి కోల్పోయిన వర్గానికి చట్టసభలు, పాలనా వ్యవస్థల్లో భాగస్వామ్యం కల్పించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పాలనా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.కేవలం రాజకీయ ప్రాతినిధ్యానికే పరిమితం కాకుండా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వ రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. ఇటీవల తెలంగాణ హైడ్రా వ్యవస్థలో ట్రాన్స్‌జెండర్లను కమాండోలుగా నియమించడం, నిరసనలు, ఆక్రమణల తొలగింపు వేళ వారి సేవలను వాడుకోవడం నగరంలో పెద్ద ట్విస్ట్‌గా మారింది. అంతేకాకుండా, ట్రాఫిక్ నిర్వహణ కోసం ట్రాఫిక్ వాలంటీర్లు గా కూడా ట్రాన్స్‌జెండర్లను నియమించి వారికి నిలకడైన వేతనాలు అందిస్తున్నారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లుగా, ఇతర ప్రభుత్వ శాఖల్లో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన అవకాశం కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి.ఒకవైపు క్రాస్ డ్రెస్సర్లు, నకిలీ హిజ్రాల పేరుతో అమాయక ప్రజలను, నవ దంపతులను వేధిస్తున్న ముఠాలపై ఖాకీలు కఠిన చర్యలు తీసుకుంటుంటే.. మరొకవైపు అర్హులైన ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వమే అధికారిక గుర్తింపు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు ఇవ్వడం వల్ల స్పష్టమైన గీత ఏర్పడుతోంది. కఠినమైన లా అండ్ ఆర్డర్ చర్యలతో పాటు సమాంతరంగా సామాజిక పునరావాసం, ప్రజాస్వామ్య ప్రాతినిధ్యం కల్పించడం తెలంగాణ ప్రభుత్వ దార్శనికతకు అద్దం పడుతోంది. నకిలీ దందాలను అరికడుతూనే, చట్టసభల్లో సవరణల ద్వారా 9 కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు కో–ఆప్షన్ సభ్యులుగా చట్టబద్ధమైన స్థానం కల్పించడం తెలంగాణ మోడల్‌ను దేశంలోనే ప్రత్యేకంగా నిలబెట్టింది. ఈ నిర్ణయాలు క్షేత్రస్థాయిలో సంపూర్ణంగా అమలైతే, నగరంలో హిజ్రాల వేధింపుల సమస్య శాశ్వతంగా రూపుమాసిపోవడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చునని అంచనా వేస్తున్నారు.

ఎవరీ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్



హైదరాబాద్ : ఆగాఖాన్ 5 తెలంగాణ పర్యటన రాష్ట్ర అభివృద్ధి ముఖచిత్రంలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది. హైదరాబాద్ పర్యటనకు విచ్చేసిన ఆయనకు తెలంగాణ ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చారిత్రక ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లి ప్రిన్స్ రహీమ్‌తో సమావేశమయ్యారు. తెలంగాణను అంతర్జాతీయ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా నిలిపే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహించనున్న 'తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు. మరోవైపు, తెలంగాణ గవర్నర్ సైతం ఆగా ఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ అందిస్తున్న సేవలను కొనియాడుతూ, రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.5 కోట్ల మందికి పైగా ఉన్న షియా ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువుకు ఇచ్చే వంశపారంపర్య గౌరవ నామమే 'ఆగా ఖాన్'. ప్రవక్త ముహమ్మద్ వారసత్వ పరంపరలో ఇస్మాయిలీ ఇమామ్‌ల నాయకత్వం కొనసాగుతోంది. ప్రస్తుతం ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్ 5 ఈ ప్రతిష్టాత్మక బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ప్రపంచ వేదికలపై పేదరిక నిర్మూలన, విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, చారిత్రక కట్టడాల సంరక్షణలో తన వంశ ప్రతిష్టను చాటుతున్నారు.ఆగా ఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ అనేది లాభాపేక్ష లేని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థల్లో ఒకటి. మతం, కులం, జాతితో సంబంధం లేకుండా నిరుపేదలు, అణగారిన వర్గాల జీవన ప్రమాణాలను పెంచడమే దీని ప్రధాన లక్ష్యం. అంతర్జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలు, నాణ్యమైన ఆసుపత్రుల నిర్వహిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో మైక్రోఫైనాన్స్, పర్యావరణ అనుకూల మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. ఆగా ఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ ద్వారా ప్రపంచ ప్రఖ్యాత చారిత్రక కట్టడాలు, హెరిటేజ్ ప్రదేశాల పునరుద్ధరణ చేపట్టింది.హైదరాబాద్ నగరంతో ఈ సంస్థకు దశాబ్దాల బంధం ఉంది. కుతుబ్ షాహీ సమాధుల పునరుద్ధరణ ప్రాజెక్టును అత్యంత శాస్త్రీయంగా చేపట్టి, ప్రపంచ స్థాయి వారసత్వ సంపదగా తీర్చిదిద్దడంలో ఆగా ఖాన్ ట్రస్ట్ కీలక పాత్ర పోషించింది. అలాగే శంషాబాద్ సమీపంలో ఏర్పాటైన 'ఆగా ఖాన్ అకాడమీ' ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందుతోంది.తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం సాంప్రదాయ పారిశ్రామిక అభివృద్ధి మాత్రమే కాకుండా సుస్థిర అభివృద్ధి, హెరిటేజ్ టూరిజం, సామాజిక మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో భాగస్వామ్యం రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తుందని భావిస్తోంది. ఆగా ఖాన్ సంస్థలతో అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, పరస్పర సహకార వేదికలు 'తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు అంతర్జాతీయ విశ్వసనీయతను తెస్తాయి. హైదరాబాద్‌లోని చారిత్రక కట్టడాల పరిరక్షణ, మూసీ నది పునరుజ్జీవనం, అర్బన్ ప్లానింగ్ వంటి ప్రాజెక్టుల్లో ఆగాఖాన్ అనుభవాన్ని ప్రభుత్వం వినియోగించుకోవచ్చు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, ఆరోగ్య రంగాల్లో పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యాలకు ఇది బాటలు వేస్తుంది. వాతావరణ మార్పులను తట్టుకునే సుస్థిర పట్టణాభివృద్ధి విధానాల్లో సాంకేతిక సహకారం లభిస్తుంది. అందుకే ఆగాఖాన్ ఫౌండేషన్ తో తెలంగాణ బలమైన బంధాన్ని కోరుకుంటోంది.

రూ.1.50 కోట్లతో నిర్మించిన నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, (డీకే చాటింపు)మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్, జిల్లెలగూడ 59వ డివిజన్ గాయత్రి నగర్‌లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 1.50 కోట్ల ప్రత్యేక నిధులతో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తో కలిసి, గౌరవ మాజీ మంత్రివర్యులు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు, యువతకు విజ్ఞానాన్ని అందించడంతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ గ్రంథాలయం స్థానిక ప్రజలకు, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అర్కల భూపాల్ రెడ్డి గారు, మాజీ మీర్‌పేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి , దీప్లాల్ చౌహన్, సిద్దాల లావణ్య బీరప్ప, అనీల్ కుమార్ యాదవ్, లాడ్స్ స్కూల్ బీరప్ప, శ్రీను నాయక్, భుపేష్ గౌడ్, విజయ్, నర్సిరెడ్డి, అర్జున్, సహదేవ్, జంగయ్య, సుదర్శన్ రెడ్డి,యాదగిరి,శివ మూర్తి, సునీతా బాల్ రాజ్, మాదరి రమేష్, సిద్దాల అంజయ్య, స్నేహ లత, మాదేవి, సూరి లత, చారి,బాల్ రాజ్, కాలనీ అసోసియేషన్‌అధ్యక్షుడు చంద్ర శేఖర్ రెడ్డి, ఓల్డ్ గాయత్రీ నగర్ అధ్యక్షుడు ఆంజనేయులు కాలనీ వాసులు,మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎవరికి వారే యమునా తీరే... బీజేపీ ఎమ్మెల్యేలు రూటే..!

హైదరాబాద్ : తెలంగాణలో అధికారమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని చెప్పుకునే భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో అంతర్గత కుమ్ములాటలు, సమన్వయ లోపం తీవ్రంగా వెంటాడుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రత్యామ్నాయంగా ఎదగడానికి రాజకీయంగా ఎంతో సానుకూల వాతావరణం, ప్రజల్లో ఆదరణ కనిపిస్తున్నప్పటికీ.. పార్టీలోని నేతల వైఖరి మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా ఉంటోంది. ఒకరిపై ఒకరు ఆధిపత్యం ప్రదర్శించుకోవడం, అంతర్గతంగా గోతులు తవ్వుకోవడం వంటి పరిణామాలు పార్టీ ఎదుగుదలకు ప్రధాన అవరోధంగా మారుతున్నాయి. ఇటీవలి అసెంబ్లీ సమావేశాల్లో బీజేపీ ఎమ్మెల్యేల వ్యవహారశైలి ఈ వాదనలకు మరింత బలాన్ని చేకూర్చింది.అసెంబ్లీలో ప్రభుత్వంపై సమష్టిగా పోరాడి, ప్రజా సమస్యలపై గళమెత్తాల్సిన బీజేపీ ఎమ్మెల్యేలు ఎవరికి వారే యమునా తీరే అన్న రీతిలో వ్యవహరించడం చర్చనీయాంశమైంది. ప్రభుత్వ విధానాలను ఎండగట్టడంలో ఉమ్మడి వ్యూహం పూర్తిగా కొరవడింది. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని భావిస్తున్న తరుణంలో, కొందరు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లలో పాల్గొనడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపింది. మరికొందరు సభ్యులు సభ సాక్షిగానే మంత్రులపై బహిరంగంగా పొగడ్తల వర్షం కురిపించడం సొంత పార్టీ శ్రేణులకే విస్మయం కలిగించింది.ముఖ్యంగా విధానపరమైన నిర్ణయాలపై కూడా బీజేపీ ఎమ్మెల్యేల మధ్య ఏకాభిప్రాయం కనిపించలేదు. కీలకమైన డేటా సెంటర్ల ఏర్పాటు విషయంలో ఒక ఎమ్మెల్యే వ్యతిరేక గళం వినిపిస్తే, మరో ఎమ్మెల్యే అదే వేదికపై స్వాగతిస్తూ మాట్లాడటం తీవ్ర సమన్వయ లోపాన్ని బహిర్గతం చేసింది. ప్రజా సమస్యలపై పోరాటాల్లోనూ ఇదే ఒంటెద్దు పోకడ కనిపించింది. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పంటల బీమా పథకం అమలు కోరుతూ అసెంబ్లీకి వినూత్నంగా ట్రాక్టర్‌పై ర్యాలీగా రాగా, ఆ నిరసనలో తోటి ఎమ్మెల్యేలెవరూ పాలుపంచుకోకపోవడం పార్టీలోని విభేదాలను స్పష్టం చేసింది.సమావేశాల ప్రారంభం నుంచి ప్రభుత్వం బీజేపీ పట్ల వ్యవహరించిన తీరుపై పార్టీ నాయకత్వంలో అసంతృప్తి వ్యక్తమైంది. మొదటి మూడు రోజుల పాటు బీజేపీ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాలను స్పీకర్ తిరస్కరించడం, ప్రశ్నలకు సరైన సమాధానాలు రాకపోగా ఎదురుదాడి జరగడంతో ఆఖరి రోజు సభను బహిష్కరించాలని పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. అయితే, ఈ నిర్ణయంపై ఎమ్మెల్యేలంతా ఏకతాటిపైకి రాలేకపోయారు. పార్టీ వ్యూహాన్ని లెక్కచేయకుండా నాలుగో రోజు కొందరు ఎమ్మెల్యేలు యథావిధిగా సభకు హాజరయ్యారు. ఒక ప్రజాస్వామ్య వేదికపై పార్టీగా నిలబడాల్సిన కీలక సమయంలో ఇలాంటి క్రమశిక్షణా రాహిత్యం బహిర్గతం కావడం రాజకీయంగా బీజేపీని ఆత్మరక్షణలో పడేసింది.తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్‌కు దీటైన ప్రతిపక్షంగా అవతరించేందుకు బీజేపీకి విస్తృతమైన అవకాశాలున్నాయి. అయితే, సమర్థవంతమైన నాయకత్వ నిర్మాణం లేకపోవడం, ఉన్న నేతలు కలిసికట్టుగా అడుగులు వేయకపోవడం పార్టీకి శాపంగా మారుతోంది. అసెంబ్లీ వేదికగా ప్రజల పక్షాన నిలబడాల్సిన వేళ.. తమ స్వప్రయోజనాలు, భిన్నాభిప్రాయాలకే ప్రాధాన్యం ఇస్తున్న తీరు క్షేత్రస్థాయి కార్యకర్తలను తీవ్ర గందరగోళానికి గురిచేస్తోంది. అసెంబ్లీ సాక్షిగా బట్టబయలైన ఈ అంతర్గత విభేదాలు, వ్యక్తిగత ఎజెండాలు ఇలాగే కొనసాగితే.. ప్రజల్లో పార్టీపై విశ్వసనీయత సన్నగిల్లే ప్రమాదం ఉందని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

పట్టణ వ్యవసాయంపై వినూత్న పరిశోధన బీజేఆర్ కళాశాల బృందానికి ప్రథమ స్థానం

(డీకే చాటింపు,హైదరాబాద్):నగరం లోని నారాయణగూడ బాబు జగ్జీవన్ రామ్ ప్రభుత్వ డిగ్రీ (స్వయంప్రతిపత్తి) కళాశాల వృక్షశాస్త్ర విభాగం ప్రతిష్టాత్మక 'జిజ్ఞాస' ప్రాజెక్టుల పోటీల్లో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతిని సాధించింది. కళాశాల వృక్షశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఈఎం సునీత నేతృత్వంలోని పరిశోధనా బృందం "మొక్కల ఆధారిత జీవక్షయ ప్లాస్టిక్ రహిత నీటిపీల్చే పదార్థాలు (బయోడిగ్రేడబుల్ హైడ్రోజెల్స్) -- పట్టణ వ్యవసాయం, నీటి సంరక్షణలో విప్లవాత్మక మార్పులు" అనే అంశంపై ప్రతిపాదించిన వినూత్న పరిశోధనకు ఈ అవార్డు దక్కింది.

తెలంగాణ ఉన్నత విద్యా కమిషనర్ కార్యాలయం (సీసీఈ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) ప్రొఫెసర్ కోదండరామ్ విజేతలకు బహుమతిని ప్రదానం చేశారు.ప్రిన్సిపాల్ కెప్టెన్ ప్రొఫెసర్ ఎం. విజయ్ కుమార్ అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వమే ఈ విజయోత్సవానికి మూలకారణమని బృందం తెలిపింది. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ విజేతలను ప్రత్యేకంగా అభినందించారు.



'డి-వాఫిల్ కెఫె' 7వ బ్రాంచ్ ప్రారంభం



(డీకే చాటింపు,కాచిగూడ): హైదరాబాద్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రముఖ వాఫిల్ బ్రాండ్ 'డి-వాఫిల్ కెఫె' తన 7వ నూతన బ్రాంచ్‌ను కాచిగూడలో బుధవారం అంబర్‌పేట్ నియోజకవర్గ శాసనసభ్యులు కాలేరు వెంకటేష్ నూతన బ్రాంచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ పారిశ్రామికవేత్తలు కొత్త ఆలోచనలతో వ్యాపార రంగంలోకి రావడం అభినందనీయమన్నారు. ఫౌండర్ అండ్ సిఈఓ భరత్ గుప్తా, కాచిగూడ బ్రాంచ్ మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ మాట్లాడుతూ వినియోగదారుల ఆదరణ, ప్రోత్సాహంతోనే గూగుల్‌లో 4.9 రేటింగ్‌తో నగరంలోనే ప్రముఖ వాఫిల్ కేఫ్ బ్రాండ్‌గా ఎదిగామని తెలిపారు.

14న బీసీ కమిషన్ లో బిపి మండల్ గ్రంథాలయం ప్రారంభం

(డీకే చాటింపు,హైదరాబాద్): జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యాలయంలో 14న (పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి)బీసీ శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఉదయం 11:30 గంటలకు బిపి మండల్ గ్రంథాలయం తో పాటు తదనంతరం కెఎన్ అనంతరామన్ కాన్ఫరెన్స్ హాల్ కూడా ప్రారంభిస్తారు బిపిమండల్ మాజీ పార్లమెంటు సభ్యులు మరియు బీహార్ మాజీ ముఖ్యమంత్రిగా సేవలందించారు. 1978 డిసెంబర్ 20న వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్‌గా నియమితులై, 1980 డిసెంబర్ 31న తన నివేదికను సమర్పించారు. మండల్ కమిషన్ నివేదిక ఫలితంగానే ప్రస్తుతం కేంద్ర స్థాయిలో విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి.

78% తగ్గిన టాటా మోటార్స్ పీవీ లాభం...



టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ (పీవీ), ఏప్రిల్–జూన్‌లో రూ.859 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2025–26 ఇదే కాల లాభం రూ.4,003 కోట్లతో పోలిస్తే ఇది 78.54% తక్కువ. ఇదే సమయంలో మొత్తం కార్యకలాపాల ఆదాయం రూ.87,677 కోట్ల నుంచి 9% పెరిగి రూ.95,799 కోట్లకు చేరింది. టాటా మోటార్స్ పీవీ విక్రయాలు 46%, ఈవీ విక్రయాలు 112% వృద్ధి నమోదు చేయడం గమనార్హం.

దేశీయ పీవీ విపణిలో 14.3% వాటాతో రెండో స్థానాన్ని సంస్థ నిలబెట్టుకుంది. ఈవీ (విద్యుత్తు వాహన) విపణి వాటా స్థిరంగా 39% వద్ద ఉండగా, ఈ విభాగంలో అగ్రస్థానాన్ని కొనసాగించింది. సమీక్షా త్రైమాసికంలో తాత్కాలిక సరఫరా అవరోధాలతో, అనుబంధ సంస్థ జేఎల్ఆర్ టోకు విక్రయాలు వార్షికంగా 9.2% తగ్గడం, కమొడిటీ ధరలు పెరగడం సంస్థ లాభాలపై ప్రభావం చూపింది. 'వినియోగదార్ల నుంచి మా వాహనాలకు గిరాకీ బాగుంది. కొత్త వాహనాలకు లభించిన ఆదరణ వల్ల పరిశ్రమలోనే అత్యధికంగా 46% వార్షిక విక్రయాల వృద్ధి సాధించాం. రికార్డు స్థాయిలో 34,000కు పైగా ఈవీలు విక్రయించామ'ని టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ ఎండీ, సీఈఓ శైలేష్ చంద్ర వెల్లడించారు. నాయకత్వ మార్పుతో ప్రణాళికలు ప్రభావితం కావు:

వృద్ధిని సాధించడం, వాటాదార్లకు నిరంతర విలువను సృష్టించడంపై టాటా మోటార్స్ పీవీ పూర్తిగా దృష్టి సారిస్తుంది. టాటా సన్స్ నాయకత్వంలో వచ్చే మార్పు వల్ల, మూలధన వ్యయ ప్రణాళికలు ప్రభావితం కావని ఎర్నింగ్స్ కాల్‌లో శైలేష్ వెల్లడించారు. టాటా మోటార్స్ పీవీ వ్యూహాలు అమలు చేసేందుకు బలమైన యాజమాన్య బృందం ఉందని పేర్కొన్నారు.

ఆరు నెలల గరిష్టానికి వాణిజ్య లోటు....

– జులైలో 31.9స్టాలియన్ డాలర్లు



అమెరికా యుద్ధోన్మాదంతో పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు, అంతర్జాతీయ సముద్ర రవాణా వ్యయాల భారం భారత వాణిజ్య లోటును అమాంతం పెంచుతున్నాయి. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసిన తాజా వివరాల ప్రకారం.. జులై నెలలో భారత్ సరుకు వాణిజ్య లోటు 31.98 బిలియన్ డాలర్లకు చేరి ఆరు నెలల గరిష్ఠ స్థాయికి ఎగిసింది. జూన్ నెలలో 30.43 బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ లోటు.. ఆర్థికవేత్తలు అంచనా వేసిన 30.20 బిలియన్ డాలర్ల కంటే భారీగా పెరగడం ఆందోళకరం. దిగుమతి వ్యయం వేగంగా పెరగడమే ఈ వాణిజ్య లోటు విస్తరణకు ప్రధాన కారణంగా నిలిచింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరల హెచ్చుతగ్గులు, రవాణా ఆటంకాలు ఉన్నప్పటికీ, ఎలక్ట్రానిక్స్, బంగారం దిగుమతులు భారీగా పెరగడంతో దేశంలోకి వచ్చే వస్తువుల బిల్లు అమాంతం ఎగబాకింది. జూన్ నెలలో 70.84 బిలియన్ డాలర్లుగా ఉన్న మొత్తం దిగుమతులు జులై నాటికి 76.22 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ముఖ్యంగా చిప్స్‌తో సహా ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల దిగుమతులు ఏడాది ప్రాతిపదికన 44 శాతానికి పైగా పెరిగి 14.37 బిలియన్ డాలర్లకు చేరాయి. పసిడి దిగుమతులు దాదాపు 5 శాతం పెరిగి 4.16 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. చమురు దిగుమతులు 18.31 బిలియన్ డాలర్లుగా నమోదు కావడంతో పాటు ఇతర ప్రధాన ఉత్పత్తుల దిగుమతి వ్యయం పెరగడం వల్ల వాణిజ్య లోటు తీవ్రమైంది. జులై నెలలో భారత వస్తు ఎగుమతులు 44.24 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం 2022 జులై నాటి 38.34 బిలియన్ డాలర్ల పాత రికార్డును దాటేశాయి. ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువగా ఉండటంతో పెరుగుతోన్న వాణిజ్య లోటు అంతిమంగా రూపాయి విలువపై ఒత్తిడి పెంచుతున్నాయి. ప్రస్తుత ప్రతికూల పరిస్థితులు రాబోయే రోజుల్లో భారత రూపాయి విలువపై, ఆర్థిక వ్యవస్థను మరింత ఒత్తిడి గురి చేసే అవకాశాలున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా దక్షిణాసియా నుంచి అమెరికా, యూరప్ మార్గాల్లో షిప్పింగ్ ఫ్రైట్ రేట్లు విపరీతంగా పెరిగిపోవడం, కంటైనర్ల కొరత వల్ల బియ్యం, జౌళి, ఫార్మా ఉత్పత్తుల ఎగుమతిదారుల లాభ మార్జిన్లు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. పెరుగుతున్న దిగుమతి బిల్లుల కారణంగా విదేశీ మారక నిల్వలపై భారం పడే ప్రమాదం ఉండటంతో రానున్న నెలల్లో వాణిజ్య సమతుల్యతను కాపాడుకోవడం కేంద్ర ప్రభుత్వానికి అతిపెద్ద సవాలుగా మారనుంది.

జూలైలో వెండి దిగుమతులు 66 శాతం డౌన్



కేంద్ర ప్రభుత్వం మే 13న కస్టమ్స్ సుంకాలను భారీగా పెంచడంతో, జూలై నెలలో భారత పసిడి, వెండి దిగుమతులు ఒక్కసారిగా క్షీణించాయి. కేంద్ర ప్రభుత్వం విలువైన లోహాలపై దిగుమతి సుంకాన్ని 6 శాతం నుండి ఏకంగా 15 శాతానికి పెంచిన నేపథ్యంలో, జూలై నెలలో వెండి దిగుమతులు ఏకంగా 66.1 శాతం డౌన్ అయ్యి 171.68 మిలియన్ డాలర్ల(రూ. 1,640 కోట్ల)కు పడిపోగా, బంగారం దిగుమతుల్లో కేవలం 4.77 శాతం వృద్ధి మాత్రమే నమోదై 4.16 బిలియన్ డాలర్ల(రూ. 39.7 వేల కోట్ల)కు పరిమితమైంది.

వాణిజ్య మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం, ఏప్రిల్ నుంచి మే, జూన్‌లలో రెండంకెల వృద్ధి సాధించిన బంగారం దిగుమతులు జూలై వచ్చేసరికి సుంకాల పెంపుతో బ్రేకులు పడగా, భారత్ దిగుమతి చేసుకునే మొత్తం పసిడిలో దాదాపు 40 శాతం స్విట్జర్లాండ్ నుంచే రావడం విశేషం. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగారం వినియోగదారైన భారతదేశంలో, ఈ డ్యూటీ పెంపు ప్రభావంతో దేశ రాజధానిలో 10 గ్రాముల పసిడి ధర రూ. 1,57,000కు, కిలో వెండి ధర రూ. 2.40 లక్షలకు చేరి ఆల్-టైమ్ రికార్డును నమోదు చేశాయి. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, ఇటీవల భారీగా పెరిగిన ధరలు, గురువారం స్వల్పంగా తగ్గాయి. హైదరాబాద్ మార్కెట్లో స్వచ్ఛమైన పసిడి 10 గ్రాములు రూ. 1,53,710 ఉండగా, ఆభరణాల్లో వాడే 22 క్యారెట్ల బంగారం పది గ్రాములు రూ. 1,40,800గా నమోదైంది. వెండి కిలో రూ. 2.60 లక్షలుగా ఉంది.

ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్



ఈనెల 4న ఫుకెట్ నుంచి దిల్లీకి 137 మంది ప్రయాణికులతో వస్తున్న ఎయిరిండియా విమానం అకస్మాత్తుగా 300 అడుగుల దిగువకు చేరడంతో, ఆ కుదుపులకు సిబ్బంది – ప్రయాణికులు 24 మంది గాయపడ్డారు. ఆ విమానం నడిపిన పైలట్‌కు నిర్వహించిన పరీక్షల్లో మత్తుపదార్థం (మార్జువానా/గంజాయి) తీసుకున్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో తమ పైలట్లందరికీ తప్పనిసరిగా సైకోయాక్టివ్ సబ్‌స్టెన్స్ (మత్తు పదార్థాల) పరీక్షలు నిర్వహించాలని టాటా గ్రూప్ విమానయాన సంస్థలు ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ నిర్ణయం తీసుకున్నాయి. గురువారం నుంచే ఈ ప్రక్రియను ప్రారంభించాయి. ప్రస్తుత నిబంధనల ప్రకారం విమానయాన సంస్థలు ప్రతి సంవత్సరం కనీసం 10% మంది సిబ్బందికి ర్యాండమ్‌గా ఈ పరీక్షలు నిర్వహిస్తే సరిపోతుంది. అయితే ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ తమ 5000 మంది పైలట్లకూ ఈ పరీక్షలు నిర్వహించనున్నాయి. విమానయాన నిబంధనల ప్రకారం నిషేధించిన మందులు, పదార్థాలు ఏమైనా వాడారా అనేది పరిశీలించేందుకు సమగ్ర స్క్రీనింగ్ నిర్వహిస్తారు. ఈ విషయాన్ని పైలట్లకు పంపిన అంతర్గత మెమోలో ఈ రెండు విమానయాన నంస్థలు తెలియజేశాయి. గురుగ్రామ్‌లోని ఎయిరిండియా అకాడమీలో జరిగే శిక్షణ సమయాల్లో, విమానాల రాకపోకల తర్వాత బ్రీఫింగ్ సెంటర్లు, విమానయాన సంస్థల కార్యాలయాల్లో, లేదా నిర్దేశిత పైలట్ల హోమ్ బేస్‌ల వద్ద ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు సమాచారం. రెండేళ్లలో 100కి పైగా కొత్త విమానాలు.. ఎయిరిండియా సీఈఓ: అంతర్జాతీయంగా అనిశ్చితి నెలకొన్నా, లాభాలు ఆర్జించే మార్గాలపై ఎయిరిండియా దృష్టి సారిస్తోందని ఆ సంస్థ సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ గురువారం తెలిపారు. రెండేళ్లలో 100కి పైగా విమానాలు సంస్థకు చేరతాయని వెల్లడించారు. ప్రస్తుతం ఎయిరిండియా గ్రూప్‌లో 300 వరకు విమానాలున్నాయి.బోయింగ్ 787-8 విమానాలు 16 వరకు నవీకరిస్తున్నారు. ఇవి కూడా 2027లో సంస్థకు చేరతాయి. సిబ్బందికి వార్షిక వేతనాల పెంపు అక్టోబరు 1 నుంచి అమల్లోకి వస్తుందని చెప్పారు. పైలట్లకు సవరించిన వేతన విధానం కూడా అదే రోజు నుంచి వర్తిస్తుందని సమాచారం. పశ్చిమాసియా పరిణామాలు విమానయాన సంస్థల కార్యకలాపాలు, ఖర్చులపై తీవ్ర ప్రభావం చూపడంతో.. ఈ ఏడాది ఆరంభంలో వేతన పెంపును ఒక త్రైమాసికం పాటు ఎయిరిండియా వాయిదా వేసింది.

గ్రామీణాభివృద్ధి బలోపేతంలో నాబార్డ్ కృషి



జూలై 1 భారత దేశానికి ఒక ప్రత్యేకమైన ప్రాముఖ్యత కలిగిన రోజు. 198 లో ఈ తేదీన నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ నాబార్డ్‌ను భారత ప్రభుత్వం స్థాపించింది. ఇది వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు నిధులు సమకూర్చే ప్రత్యేక ఆర్థిక సంస్థ. నాబార్డ్ స్థాపనతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఒక బలమైన పునాది వేయబడింది. కేవలం బ్యాంకింగ్ పరంగా కాక, సమగ్ర గ్రామీణాభివృద్ధికి మార్గదర్శిగా, పాలసీ ఆవిష్కర్తగా, సామాజిక పునరుజ్జీవానికి ఆధారంగా నాబార్డ్ తన పాత్రను నిరూపించుకుంది. భారత గ్రామీణ వ్యవస్థకు ఆధారమైన వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచడం, మహిళల ఆర్థిక సాధికారతను చాటి చూపించడం వంటి లక్ష్యాలతో నాబార్డ్ ఆవిర్భవించింది. అప్పటి దాకా వ్యవసాయ రుణాలు, గ్రామీణ అభివృద్ధికి సంబంధిత నిధుల పంపిణీ వంటివి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అగ్రికల్చరల్ రీఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి సంస్థల పరిధిలో ఉండేవి. కానీ సమగ్ర విధానాన్ని అమలు చేయాలన్న దృష్టితో, బి. శివరామన్ కమిటీ సిఫార్సుల మేరకు నాబార్డ్‌ను ఒక ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పాటు చేశారు. ఈ సంస్థ స్థాపనతో వ్యవసాయ, గ్రామీణ రుణ విధానాలన్నీ ఒకే కట్టడి లోకి వచ్చాయి. నాబార్డ్ ప్రధానంగా వ్యవసాయ రంగానికి మాత్రమే కాక, గ్రామీణ జీవితంపై ప్రభావం చూపే అన్ని రంగాలకు మద్దతు అందిస్తోంది. రైతులకు రుణాలు అందించే బ్యాంకులకు రీఫైనాన్స్ చేయడం, గ్రామీణ మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వ సంస్థలకు నిధులు సమకూర్చడం, స్వయం సహాయక సంఘాలను బ్యాంకులతో అనుసంధానించడం, వ్యవసాయేతర ఉపాధిని ప్రోత్సహించడం వంటి విభిన్న రంగాల్లో నాబార్డ్ ప్రత్యేకంగా పని చేస్తోంది. రాష్ట్ర స్థాయి సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులనూ సమర్థ వంతంగా సమన్వయం చేస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తోంది. నాబార్డ్ పాలసీ మద్దతుతో ఏర్పడిన రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఖీఎఆఈ) ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వంతెనలు, రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులు, నిల్వ కేంద్రాలు వంటి మౌలిక సదుపాయాలకు వందలాది ప్రాజెక్టులకు నిధులు అందాయి. మరోవైపు, స్వయం సహాయక మహిళా సంఘాలు, బ్యాంకుల అనుసంధాన కార్యక్రమం ద్వారా లక్షలాది గ్రామీణ మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ముందడుగు వేసే అవకాశాన్ని పొందారు. నాబార్డ్ శిక్షణా సంస్థల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు, చిన్న పరిశ్రమల అభివృద్ధి, వ్యవసాయ పద్ధతుల నవీకరణకు అవసరమైన నైపుణ్యాలు లభిస్తున్నాయి. ఇటీవలి గణాంకాల ప్రకారం, నాబార్డ్ ద్వారా ఇప్పటివరకు సుమారు రూ లక్షల కోట్ల రీఫైనాన్స్ సదుపాయాలు అందించ బడ్డాయి. కోటిన్నర స్వయం సహాయక సంఘాలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం ద్వారా గ్రామీణ ఆర్థిక చేరికలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. 6 లక్షల కిలోమీటర్లకు పైగా గ్రామీణ రహదారుల అభివృద్ధి, వేల వంతెనల నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టుల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలతో కోట్లాది గ్రామీణుల జీవితాల్లో ప్రత్యక్షంగా ప్రభావం చూపిన అరుదైన సంస్థగా నాబార్డ్ నిలిచింది. గ్రామీణ యువతకు శిక్షణ, మహిళలకు ఆర్థిక సాధికారత, పర్యావరణ అనుకూల వ్యవసాయం, ప్రకృతి ఆధారిత జీవనశైలికి మద్దతు వంటి అంశాల్లోనూ నాబార్డ్ కొత్త దారులు చూపుతోంది. స్టార్టప్‌లు, వ్యవసాయ ఉత్పత్తిదారుల సంస్థలు (ఈఖూఐ), డిజిటల్ ఆర్థిక సేవలు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు నూతన ఆవిష్కరణలతో మద్దతు ఇచ్చే స్థాయికి ఇది ఎదిగింది. పథకాల అమలులో పారదర్శకత, ప్రాభవ వంతమైన మూల్యాంకనం, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత వంటి విలువలతో నాబార్డ్ తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.నాబార్డ్ స్థాపక దినోత్సవం కేవలం ఒక జ్ఞాపక దినం కాదు. ఇది గ్రామీణ జీవిత నూతన రూపునకు బలమైన ఆధారంగా నిలిచిన సంస్థకు మన కృతజ్ఞతా రూపం. గ్రామాలు బలపడితేనే దేశం బలపడుతుంది అనే తత్వాన్ని కార్య రూపంలో నిలిపిన నాబార్డ్, గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలను మెరుగు పరిచే మార్గంలో యథాశక్తి కృషి చేస్తోంది. గ్రామీణ ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు నాబార్డ్ ఒక దిక్సూచిగా నిలుస్తోంది.

దేశంలో ఐఫోన్ల కొరత




సాధారణంగా రెండు మూడు రోజుల్లో పూర్తయ్యే డెలివరీలు ఇప్పుడు వారానికి పైగా సమయం తీసుకుంటున్నాయి. టెక్ దిగ్గజం యాపిల్ తన వార్షిక ఐఫోన్ లాంచ్ ఈవెంట్ సమీపిస్తున్న వేళ, భారతీయ మార్కెట్‌లో ఐఫోన్లు, మ్యాక్‌బుక్‌ల లభ్యత పడిపోవడం పండగ షాపింగ్‌కు సిద్ధమవుతున్న కస్టమర్లను, వ్యాపారులను ఆందోళనకు గురిచేస్తోంది. దేశీయ మార్కెట్‌లో ఐఫోన్లతో పాటు మ్యాక్‌బుక్‌ల సరఫరా తగ్గిపోవడంతో, సాధారణంగా రెండు మూడు రోజుల్లో పూర్తయ్యే డెలివరీలు ఇప్పుడు వారానికి పైగా సమయం తీసుకుంటున్నాయి. దేశంలోని ఆరు అధికారిక యాపిల్ స్టోర్లలో స్టాక్ భర్తీ చేయడం ఆలస్యం కావడంతో పాటు, ప్రధాన నగరాల్లోని రిటైలర్ల వద్ద కూడా ఐఫోన్ 15, 16, 17 మోడళ్లు లభించడంలేదు. ఈ సరఫరా ఇబ్బందులను యాపిల్ వర్గాలు అంగీకరించినప్పటికీ, ఇది కేవలం తమ సమస్య మాత్రమే కాదని, అంతర్జాతీయంగా విడిభాగాల లభ్యత తగ్గడంతో ఇతర స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు కూడా ఇదే తరహా సరఫరా కొరతను ఎదుర్కొంటున్నాయని స్పష్టం చేశాయి. అయితే ఈ ఫోన్ల కొరత వెనుక కేవలం కంపెనీల తయారీ సమస్యలే కాకుండా, రిటైలర్ల లాభాల వ్యాపార వ్యూహం కూడా ఉంది. సాధారణంగా కొత్త ఐఫోన్ రాగానే పాత ఫోన్ల ధరలు తగ్గుతాయి. కానీ రాబోయే ఐఫోన్ 18 మార్కెట్లోకి వచ్చినా కూడా ఈసారి పాత ఫోన్ల ధరలు తగ్గవని, పైగా ఫోన్లు సరిపడా లేకపోవడం వల్ల వాటి ధరలు మరింత పెరగొచ్చని రిటైలర్లు భావిస్తున్నారు. అందుకే భవిష్యత్తులో ఎక్కువ లాభాలకు అమ్ముకోవచ్చనే ఆశతో, తమ వద్ద ఉన్న ఫోన్ల స్టాక్‌ను బయటకు తీయకుండా దాచి ఉంచుతున్నారు. ఐడీసీ గణాంకాల ప్రకారం, 2026లో యాపిల్ మార్కెట్ వాటా కొద్దిగా తగ్గినప్పటికీ, ఈ కొరత, సరఫరా సమస్యల మధ్య కూడా ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో దేశంలో అత్యధికంగా అమ్ముడైన స్మార్ట్‌ఫోన్‌గా 'ఐఫోన్ 17' మొదటి స్థానంలో నిలిచింది.

ఫ్యూచర్ సిటీ వర్సెస్ ఫార్మా సిటీ!



హైదరాబాద్, : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు ఇప్పుడు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య తీవ్రస్థాయి రాజకీయ సమరానికి వేదికగా మారింది. అంతర్జాతీయ వేదికలపై, అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల్లో గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తూ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఫ్యూచర్ సిటీని మణిహారంగా మార్చేందుకు రేవంత్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం.. ఫ్యూచర్ సిటీకి అసలు భవిష్యత్తే లేదు, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఈ ప్రాజెక్టును రద్దు చేస్తాం, ఎవరూ పెట్టుబడులు పెట్టవద్దు అని ఓపెన్ వార్నింగ్ ఇవ్వడం రాష్ట్ర పారిశ్రామిక, రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలాన్ని రేపుతోంది.కేటీఆర్ విసురుతున్న ప్రధాన అస్త్రం వెనుక చట్టపరమైన సవాలు ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముచ్చర్ల ప్రాంతంలో దాదాపు 14,000 ఎకరాల భూమిని హైదరాబాద్ ఫార్మా సిటీ కోసం రైతులకు పరిహారమిచ్చి సేకరించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం.. ఒక నిర్దిష్ట ప్రభుత్వ లేదా పబ్లిక్ ప్రయోజనం కోసం సేకరించిన భూమిని, ఆ ప్రయోజనానికి వాడకుండా రియల్ ఎస్టేట్ రంగానికి లేదా ఇతర వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్టరీత్యా చెల్లదు. ఫార్మా సిటీని రద్దు చేసి, అదే భూమిలో సీఎం తన కుటుంబ సభ్యులు, అస్మదీయుల లబ్ధి కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు అనేది కేటీఆర్ చేస్తున్న ప్రధాన ఆరోపణచట్టపరమైన పాయింట్లు పక్కనబెడితే, పారిశ్రామికంగా కేటీఆర్ వ్యాఖ్యల్లో నిపుణులు కూడా కొన్ని హెచ్చరికలను గమనిస్తున్నారు. ఏదేని ఒక ప్రాజెక్టుపై కోర్టుల్లో చిక్కుముళ్ళు పడినా, భూసేకరణ చెల్లదని రైతులు కోర్టును ఆశ్రయించినా ఆ పెట్టుబడుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. ఇటీవల కేటీఆర్ తుక్కుగూడ, రావిర్యాల పరిసరాల్లో పర్యటించి, టెస్సెరాక్ట్ అడ్వాన్స్డ్ సిస్టమ్స్ వంటి సంస్థలకు తక్కువ ధరకు భూకేటాయింపులు జరిగాయని ఆరోపిస్తూ నేరుగా భూములను సందర్శించడం ద్వారా ఇన్వెస్టర్లలో ఆందోళన రేకెత్తించే ప్రయత్నం చేశారు. ఏ బహుళజాతి కంపెనీ అయినా స్థిరమైన విధానాలు, న్యాయపరమైన చిక్కులు లేని భూములనే కోరుకుంటుంది తప్ప, రేపు ప్రభుత్వం మారితే రద్దయ్యే ప్రాజెక్టుల్లో రూ. వందల కోట్లు పెట్టడానికి సాహసించవు. రేవంత్ రెడ్డి వైపు నుంచి చూస్తే.. హైదరాబాద్ ప్రతిష్టను ఏఐ , గ్రీన్ ఎనర్జీ, స్కిల్ యూనివర్సిటీ, ఫ్యూచర్ సిటీ వంటి గ్లోబల్ ట్రెండ్స్‌కు అనుగుణంగా రీబ్రాండ్ చేయాలనేది ఆయన వ్యూహం. ప్రదూషక ఫార్మా రంగాన్ని హైదరాబాద్ సమీపంలో కాకుండా ఔటర్ రింగ్ రోడ్డుకు అవతల క్లస్టర్లుగా విస్తరించి, ఈ విలువైన భూమిలో క్లీన్-టెక్, డిఫెన్స్, ఐటీ ఆధారిత ఫ్యూచర్ సిటీని నిర్మించడం ద్వారా నగర ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. అభివృద్ధిని చూసి తట్టుకోలేక కేటీఆర్ ప్రతికూల ప్రచారం చేస్తున్నారు అని సీఎం వర్గాలు తిప్పికొడుతున్నాయిఈ పొలిటికల్ వార్‌లో ప్రధాన నష్టం జరిగేది తెలంగాణ పారిశ్రామిక వాతావరణానికే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఏపీలో అమరావతి ప్రాజెక్టు విషయంలోనూ ఇలాగే ప్రభుత్వం మారినప్పుడు విధానాలు మారిపోవడం వల్ల అక్కడి ప్రాజెక్టులు నిలిచిపోయి తీవ్ర ఆర్థిక నష్టం జరిగింది. ఇప్పుడు తెలంగాణలో కూడా మా ప్రభుత్వం వస్తే ఈ ఒప్పందాలను రద్దు చేస్తాం అని ప్రతిపక్షం బహిరంగంగా ప్రకటిస్తే, అది నూతన పెట్టుబడిదారుల్లో అనిశ్చితిని, అభద్రతాభావాన్ని పెంచుతుంది. రేవంత్ రెడ్డి కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ఫార్మా సిటీ భూములను ఫ్యూచర్ సిటీకి మళ్లించడంలో ఉన్న న్యాయపరమైన అడ్డంకులను చట్టబద్ధంగా తొలగించుకోవాల్సిన అవసరం ఉంది. మరోవైపు, రాజకీయ విభేదాలు ఏవైనా ఉన్నప్పటికీ, రాష్ట్ర భవిష్యత్తు మరియు యువత ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన 'హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్'ను దెబ్బతీసేలా నేరుగా పెట్టుబడిదారులను బెదిరించే స్థాయి వ్యాఖ్యలు చేయడం కేటీఆర్ చేసిన వ్యూహాత్మక పొరపాటనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఈ రాజకీయ యుద్ధం తెలంగాణ శ్రేయస్సుకు, పెట్టుబడుల ప్రవాహానికి ఆటంకం కాకూడదని సమాజం ఆశిస్తోంది.

కానూరులో రూ. 80 లక్షలతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



తాడిగడప మున్సిపాలిటీ,పరిధిలోని కానూరులో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (ఊంఒ) కార్పొరేట్ సామాజిక బాధ్యత (ఆూఖీ) నిధులు రూ. 80 లక్షల వ్యయంతో చేపట్టనున్న మురుగునీటి డ్రైనేజీ నిర్మాణ పనులకు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ మంగళవారం శంకుస్థాపన (భూమిపూజ) చేశారు.ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ... విజయవాడ నగరానికి, రాజధాని అమరావతికి అతి సమీపంలో ఉంటూ అఖీఆం పరిధిలో ఉన్న పెనమలూరు నియోజకవర్గంలో జనాభా, ఓటర్ల సంఖ్య రోజురోజుకూ వేగంగా పెరుగుతున్నారు. పెరిగిన జనాభాకు తగినట్లుగా మౌలిక వసతులు కల్పించేందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి నారాయణల సహకారంతో భారీగా నిధులు సమకూరుస్తున్నామని పేర్కొన్నారు. తాడిగడప మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థలకు ప్రథమ ప్రాధాన్యతనిచ్చి సమగ్రంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో కానూరు ప్రధాన రహదారులు, డ్రైనేజీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని, కూటమి ప్రభుత్వం వచ్చాక తాడిగడప మున్సిపాలిటీలో రూ. 66 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ పనులను పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. సనత్ నగర్, మన కళ్యాణ మండపం, తులసీనగర్ పరిసర ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకే రోడ్డుకు ఇరువైపులా ప్రత్యేక డ్రైనేజీలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.రూ. 80 లక్షల ఆూఖీ నిధులు,హెచ్ఏఎల్ (ఊంఒ) సహకారంతో కానూరు డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణకు నిధులు వినియోగిస్తున్నాం.రూ. 100 కోట్లతో మాస్టర్ ప్లాన్: నియోజకవర్గ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ కింద భారీగా నిధులు కేటాయింపు.హ్యామ్ (ఊంఒ) పథకం కింద సీసీ రోడ్లు: మున్సిపాలిటీ పరిధిలోని మట్టి రోడ్లన్నింటినీ త్వరలోనే సీసీ రహదారులుగా మార్చేందుకు రూ. 50 కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తిచేశామన్నారు.డ్రైనేజీల విస్తరణ: వర్షపు నీరు పొంగి ఇళ్లలోకి, పంట పొలాల్లోకి చేరకుండా రూ. 50 కోట్లతో సమగ్ర డ్రైనేజీ పనులకు త్వరలో టెండర్లు పిలుస్తున్నాము.రూ. 500 కోట్లతో తాగునీటి ప్రాజెక్ట్ సర్ఫేస్ వాటర్ ద్వారా ఇంటింటికీ రక్షిత తాగునీరు అందించే ప్రాజెక్టుకు రూ. 500 కోట్ల డీపీఆర్ సిద్ధం చేయగా, తొలి విడతగా రూ. 250 కోట్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది అన్నారు.కలవపాములో రూ. 70 లక్షలు, ఉప్పలూరులో రూ. 70 లక్షల సీఎస్సార్ నిధులు ఇప్పటికే మంజూరు చేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్ట్రేలియాకు ఆక్వా ప్రొడక్ట్స్

విజయవాడ,: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేరు చెబితేనే ఇప్పుడు ప్రపంచ దేశాలు ఆగ్రహంతో ఊగిపోతున్నాయి. పన్నులు పెంచి ప్రపంచ దేశాలను కోలుకోలేని దెబ్బతీశారు. ఆ దేశానికి ఉత్పత్తి అయ్యే అన్ని రకాల వస్తువుల పై భారీగా సుంకం పెంచి ప్రపంచంలో చాలా దేశాలను ఇబ్బంది పెట్టారు. అందులో బాధిత దేశంగా ఇండియా ప్రథమ స్థానంలో ఉంది. అక్కడ పెంచిన సుంకాలతో మన దేశంపై పెద్ద ప్రభావమే పడుతోంది. ముఖ్యంగా ఆక్వారంగం కష్టాల్లో పడింది. రొయ్యల ధరలు పడిపోవడంతో రైతులు ఆందోళనతో ఉన్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే ఏపీ మంత్రి నారా లోకేష్ చతురతతో వ్యవహరించారు. అమెరికా ద్వారా జరిగిన నష్టాన్ని ఆస్ట్రేలియాతో బత్తి చేయడంలో లోకేష్ సక్సెస్ అయ్యారు. ఇది నిజంగా ఏపీలోని ఆక్వారంగానికి ఉపశమనం కలిగించే విషయ మే.అగ్రరాజ్యం అమెరికాకు ఏపీ నుంచి ఆక్వా ఉత్పత్తులుఎక్కువగా ఎగుమతి అవుతుంటాయి. మొత్తం 100% ఉత్పత్తుల్లో 90 శాతం అమెరికాకే తరలిస్తుంటారు. అయితే ఆక్వాపై అమెరికాలో సుంకాలు పెంచడంతో.. ఏపీలో వాటికి సంబంధించిన ఉత్పత్తుల ధరలు గణనీ యంగా తగ్గుముఖం పట్టాయి. ఆక్వాతో పాటు పదిరకాల అనుబంధ రంగాలపై కూడా ఇది ప్రభావం చూపింది. ఒక్కసారిగా రొయ్యల ధరలు సైతం పతనం అయ్యాయి. వాస్తవానికి మన రొయ్యలు జపాన్, చైనా తదితర దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. అయితే అమెరికాకు ఎగుమతి అవుతున్న ఉత్పత్తులపై సుంకం విధించడంతో అక్కడ డోర్ క్లోజ్ చేసినట్లు అయింది. దీంతో దేశీయ మార్కెట్ రంగంపై ఏపీ ఆక్వా ఆధారపడాల్సి వచ్చింది. మరోవైపు జపాన్ తో పాటు చైనాకు పరిమిత స్థాయిలోనే ఎగుమతులు అవుతున్నాయి. ఇటువంటి సమ యంలో ఆస్ట్రేలియా ఏపీ ఆక్వా ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేందుకు ముందుకురావడం శుభ పరిణామం. దీనివెనుక మంత్రి నారా లోకేష్ కృషి ఉంది. ఆస్ట్రేలియా ఆక్వారంగా అధికారులు, ప్రతినిధులు తో సమావేశం అయినలోకేష్ వారినిఒప్పించగలిగారు.ఆస్ట్రేలియా గతం లో భారత్ నుంచి రొయ్యలను దిగుమతి చేసుకునేది. అయితే వైట్ స్పాట్ వైరస్ రొయ్యలు కావడంతోభారత్ నుంచిదిగుమతులను రద్దు చేసుకుంది. అప్పటినుంచి మన రొయ్యలపై ఆస్ట్రేలియాలో నిషేధం కొనసాగుతోంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా సముద్ర ఉత్పత్తుల పరిశ్రమ ప్రతినిధులతో లోకేష్ సమావేశం అయ్యారు. ఏపీ ఆస్ట్రేలియా మధ్య ఆక్వా ఎగుమత్తుల అంశంపై వారితో చర్చించారు. ఏపీలో ఈ రంగం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారు.

కాలుష్య నియంత్రణలో ఢిల్లీ బెస్ట్



విశాఖపట్టణం: రాజధాని ఢిల్లీతో పోటీ పడడమే కాదు బెస్ట్ ర్యాంక్ ని విశాఖపట్నం అందుకుంది. దేశ రాజధానితో సమానంగా విశాఖ పెర్ఫార్మెన్స్ చేయడం ఇక్కడ విశేషం. ఏ విషయంలో అంటే కాలుష్య నియంత్రణలో. పకడ్బందీగా చర్యలు తీసుకుని విశాఖ దేశంలోనే మంచి ర్యాంక్ ని అందుకుంది. అలాగే ఢిల్లీ తో కలసి 21వ ర్యాంక్ ని సాధించింది. స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026 ర్యాంకుల్లో ఢిల్లీ విశాఖ 21వ ర్యాంక్ ని కలిసి పంచుకున్నాయి. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026' ర్యాంకులలో విశాఖ ఈ విధంగా ఇంట్రెస్టింగ్ రిజల్ట్ ని సాధించింది. స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026 ర్యాంకులలో లక్నోకు అగ్ర స్థానం దక్కింది. ఈ కేటగిరీలో 198 పాయింట్లతో లక్నో నంబర్ వన్ గా నిలిచింది. అలాగే ఇండోర్ రెండో స్థానంలో ఉంటే 195 పాయింట్లతో జబల్‌పూర్ మూడో స్థానంలో ఉంది. ఇక ఢిల్లీ 172 పాయింట్లతో విశాఖపట్నంతో కలిసి 21వ స్థానాన్ని పంచుకుంది. గత ఏడాది ఢిల్లీ 32వ స్థానంలో ఉంది. అయితే ఈసారి ఢిల్లీ తన ర్యాంకును మరింతగా మెరుగుపరుచుకోవడం విశేషంగా పేర్కొంటున్నారు. దేశంలో చూస్తే ఇతర ప్రధాన నగరాలైన హైదరాబాద్ 19వ స్థానంలో ఉంటే పాట్నా 16, ముంబై 28, చెన్నై 35, కోల్‌కతా 38వ స్థానాల్లో నిలిచాయి.ఏమిటీ ర్యాంకులు వీటి వెనక కథ ఏంటి అంటే ఈ ర్యాంకులు అందుకున్న నగరాల్లో కాలుష్యం పూర్తిగా తొలగిపోయింది అని కాదు, అయితే కాలుష్యం విషయంలో ఈ నగరాలు తీసుకుంటున్న కీలక చర్యలు, రోడ్లపై దుమ్ము ధూళి లేకుండా సక్రమంగా ఉంచడం, పేరుకుపోకుండా ఘన వ్యర్థాల తొలగింపు, వాహనాల ద్వారా పరిశ్రమల ద్వారా వెదజల్లే ఉద్గారాలను వీలైనంత మేరకు తగ్గింపు, నిర్మాణ వ్యర్థాల నిర్వహణ, కాలుష్యం మీద ప్రజలలో అవగాహన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ ర్యాంకులను జాతీయ స్థాయిలో ప్రకటిస్తారు. ఈ నగరాలలో గాలి నాణ్యత తక్కువగా ఉండొచ్చు అయితే కాలుష్య నియంత్రణ చర్యలు బలంగా అమలు అవుతున్నందువల్ల ఏదో నాటికి నాణ్యమైన గాలి ఆ నగరాలకు దక్కుతుందని అంటున్నారు. జాతీయ స్వచ్ఛమైన గాలి కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం ఈ సర్వేను నిర్వహిస్తోంది నిజానికి ఢిల్లీ అంటేనే కాలుష్యం అని చెబుతారు. శీతాకాలంలో అయితే ఢిల్లీలో ఎవరూ ఉండలేని పరిస్థితి తలెత్తుతుంది. విపరీతంగా వచ్చే పొగమంచు అలాగే విషపూరితమైన గాలి ఉన్నప్పటికీ ఢిల్లీ కాలుష్యాన్ని అలా పది లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాల కేటగిరీలో ఢిల్లీ 21వ స్థానంలో నిలిచింది. ఇక విశాఖ విషయం తీసుకుంటే అంతకంతకు ఈ నగరంలోనూ కాలుష్యం పెరిగిపోతోంది. అయితే దానిని నిరోధించేందుకు సరైన సమగ్రమైన చర్యలు చేపడుతూ విశాఖ కూడా దీ బెస్ట్ అనిపించుకుంటోంది.

జగన్ లాయల్టీ కార్డ్...


విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్న శైలి హాట్ టాపిక్‌గా మారింది. క్రిమినల్ ఆరోపణలు , కేసులు ఎదుర్కొంటున్న స్వపక్ష నాయకులు, నేరుగా బాధితులను పరామర్శించడానికి బదులుగా, నిందితులు లేదా కేసుల్లో చిక్కుకున్న తన సొంత పార్టీ నాయకులకు బహిరంగ మద్దతు తెలపడం చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, తమ్మినేని సీతారం, ముస్తఫా, విరూపాక్షి అలాగే పలువురు సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టుల సందర్భాలలో జగన్ ప్రదర్శించిన వైఖరి దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది. ఇది రాజకీయ అవగాహన లేక చేస్తున్న పని కాదని, దీని వెనుక అత్యంత పక్కాగా లెక్కించిన పొలిటికల్ క్యాలిక్యులేషన్ ఉందనేది ఎక్కువ మంది అభిప్రాయం. ఈ వ్యూహంలో మొదటి , అత్యంత ప్రధానమైన అంశం క్యాడర్‌కు లాయల్టీ సిగ్నల్ ఇవ్వడం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్రమైన చట్టపరమైన, పోలీసు ఒత్తిళ్లను ఎదుర్కొంటున్న తమ పార్టీ కార్యకర్తలకు మీ వెనుక నేనున్నాను అనే కొండంత అభయాన్ని అందించడం ద్వారా పార్టీ క్యాడర్ చెల్లాచెదురు కాకుండా జగన్ కాపాడుకుంటున్నారు. విపక్షంలో ఉన్నప్పుడు అధినేతే తమ రక్షణకు నిలబడకపోతే ద్వితీయ శ్రేణి నాయకత్వం, గ్రౌండ్ లెవల్ శ్రేణులు ఉత్సాహం కోల్పోతాయి. తప్పు ఒప్పనేది పక్కనబెడితే, నా మనుషుల కోసం నేను ఎంతటి రాజకీయ ఒత్తిడికైనా ఎదురెళ్తాను అనే భావనను క్యాడర్‌లో నూరిపోయడం ద్వారా పార్టీ నిర్మాణం పడిపోకుండా ఆయన వ్యూహాత్మక రక్షణ కవచం నిర్మిస్తున్నారు.అలాగే రెడ్ బుక్ రాజ్యాంగం, రాజకీయ కక్షసాధింపు అనే కౌంటర్ నరేటివ్‌ను సెట్ చేయడం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తమ పార్టీ నేతలను రాజకీయ కక్షసాధింపుతోనే కేసుల్లో ఇరికిస్తున్నారని ప్రచారం చేయడం జగన్ వ్యూహంలో భాగం. ఏ కేసు వచ్చినా, దానిని తీవ్రమైన నేరంగా చూడకుండా పాలనా యంత్రాంగం, పోలీసు వ్యవస్థల దుర్వినియోగం గా వర్గీకరించడం ద్వారా కేసు తీవ్రతను తగ్గించే యత్నం చేస్తున్నారు.

ఇక ఏటా 10 శాతం అద్దె..

హైదరాబాద్, : హైదరాబాద్ మహానగర పాలన, సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన కోర్ అర్బన్ రీజియన్ బిల్లు-2026 కు శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ కొత్త చట్టం ద్వారా 1955 నాటి పాత జీహెచ్ఎంసీ చట్టానికి స్వస్తి పలుకుతూ, హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతంలో అత్యాధునిక, సమన్వయపూర్వక పాలనా వ్యవస్థకు నాంది పలికారు. అయితే, ముసాయిదా బిల్లులో పొందుపరిచిన పన్ను పెంపు నిబంధనలపై అసెంబ్లీలో తీవ్ర చర్చ జరగడంతో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది.బిల్లులో ప్రారంభంలో ప్రతిపాదించిన ఏటా 20 శాతం వరకు ఆస్తిపన్ను పెంపు నిబంధనపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఎంఐఎం, బీజేపీ సభ్యులు దీనిపై ఆందోళన వ్యక్తం చేయడంతో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని పన్ను పెంపు గరిష్ఠ పరిమితిని 10 శాతానికి తగ్గిస్తూ సవరణ చేశారు. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సభలో ఈ సవరణను ప్రవేశపెట్టి, పన్ను పెంపు భారం సాధారణ పౌరులపై పడకుండా, కేవలం ధనిక వర్గాలు మరియు వర్గీకరించిన ఆస్తులకే ఈ గరిష్ఠ పరిమితి వర్తిస్తుందని స్పష్టం చేశారు.ఈ కొత్త విధానంలో గతంలో ఉన్న వార్షిక అద్దె విలువ స్థానంలో భూమి, భవనం మూలధన విలువ ఆధారంగా ఆస్తిపన్నును లెక్కించనున్నారు. నివాస గృహాలకు 0.15 శాతం, వాణిజ్య సముదాయాలకు 0.75 శాతం చొప్పున పన్ను రేట్లను నిర్ణయించారు.

పేద ప్రజలకు ఉపశమనం కలిగిస్తూ 375 చదరపు అడుగుల లోపు ఉండే ఇళ్లకు సంవత్సరానికి కేవలం రూ. 101 మాత్రమే పన్ను విధించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ మార్పుల ద్వారా మెట్రోపాలిటన్ పరిధిలోని మూడు ప్రధాన కార్పొరేషన్లలో పన్ను విధానం ఒకే రూపంలో ఉండనుదం?.క్యూఆర్ చట్టం ద్వారా ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏర్పడే అపెక్స్ గవర్నింగ్ కౌన్సిల్ కేవలం విధానపరమైన నిర్ణయాలు, నగర సమగ్ర అభివృద్ధి ప్రణాళికలకే పరిమితమవుతుందని, మేయర్లు , కార్పొరేటర్ల స్థానిక అధికారాలకు ఎలాంటి భంగం వాటిల్లదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

రామప్పను కబళిస్తున్న మైనింగ్



వరంగల్, : ములుగు జిల్లాలో ప్రతిపాదించిన ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనుల ప్రాజెక్టుపై స్థానికులు, పర్యావరణవేత్తలు, వారసత్వ పరిరక్షణ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రఖ్యాతి గాంచిన రామప్prime ఆలయంతో పాటు 3 టీఎంసీల సామర్థ్యం ఉన్న రామప్prime చెరువుపై మైనింగ్ ప్రభావం చూపే అవకాశం ఉందని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ అభ్యంతరాల నేపథ్యంలో ములుగు జిల్లా కలెక్టర్ ప్రతిపాదిత ప్రాజెక్టు జియో ట్యాగింగ్ ప్రక్రియను వాయిదా వేశారు. శాస్త్రీయ, పర్యావరణ అధ్యయనాల అనంతరం నిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలిపారు.యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన తెలంగాణలోని చారిత్రక రామప్prime ఆలయానికి సమీపంలో ప్రతిపాదిత ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనుల ప్రాజెక్టు మరోసారి చర్చనీయాంశంగా మారింది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో చేపట్టాలని ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు వల్ల రామప్prime ఆలయంతో పాటు 3 టీఎంసీల సామర్థ్యం ఉన్న రామప్prime చెరువుపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని గ్రామస్తులు, పర్యావరణవేత్తలు, వారసత్వ పరిరక్షణ కార్యకర్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించి స్థానికులు, పాలంపేట స్పెషల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎస్‌డీఏ) కమిటీ సభ్యులు, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ (కేహెచ్‌టీ) ప్రతినిధులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవ్‌రావు భోర్కడే మంగళవారం ప్రతిపాదిత మైనింగ్ ప్రాజెక్టు జియో ట్యాగింగ్ ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మైనింగ్ ప్రాజెక్టుపై వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న కలెక్టర్ హేమంత్.. శాస్త్రీయ, పర్యావరణపరమైన అంచనాలు పూర్తి అయిన తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.ఈ అంశంపై నిర్వహించిన సమావేశాల్లో జిల్లా యంత్రాంగంతో పాటు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్), కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్, పీఎస్‌డీఏ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల రామప్prime ఆలయం , చెరువు, పరిసర గ్రామాలపై ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశాన్ని సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని వారసత్వ పరిరక్షణ వర్గాలు చెబుతున్నాయి. ప్రతిపాదిత ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌ను కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ కన్వీనర్, మాజీ ప్రొఫెసర్ ఎం. పాండురంగారావు వ్యతిరేకించారు. గనుల తవ్వకాల కోసం బ్లాస్టింగ్, డ్రిల్లింగ్, భారీ యంత్రాల వినియోగం చేపడితే రామప్prime చెరువు నిర్మాణంపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రామప్prime చెరువుకు సుమారు 3 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉందని.. దాని నిర్మాణానికి ఏదైనా నష్టం జరిగితే దిగువ ప్రాంతాల్లోని గ్రామాలపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని పాండురంగారావు పేర్కొన్నారు. చెరువుకు సుమారు 5 కిలోమీటర్ల పరిధిలో మైనింగ్ కార్యకలాపాలు చేపట్టడం కూడా పలు ప్రమాదాలకు దారితీయవచ్చని.. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఉపసంహరించుకోవాలని కోరారు.ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు 40.4 మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీసేందుకు సింగరేణి గతంలో అనుమతులు పొందినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇందుకోసం 19 ఏళ్ల మైనింగ్ లీజు కూడా పొందినట్లు సమాచారం. ప్రాజెక్టు పరిధిలోని కొంత భూమిని సంస్థ ఇప్పటికే సేకరించి.. భూయజమానులకు పరిహారం చెల్లించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే ఈ ప్రాజెక్టులో సుమారు 314 హెక్టార్ల అటవీ భూమి.. మరో 1,448 హెక్టార్ల వ్యవసాయ, ప్రభుత్వ అసైన్డ్ భూమి ఉన్నట్లు పేర్కొంటున్నారు.

తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

గార్ల/ మహబూబాబాద్ : గార్ల మండల కేంద్రంలో గడిచిన 20 రోజులుగా మిషన్ భగీరథ ద్వారా తీవ్ర కలుషిత నీరు సరఫరా కావడం, కొన్ని వార్డులలో అసలు నీటి సప్లై లేకపోవడంపై తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది విశ్వ జంపాల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న క్షేత్రస్థాయి అధికారుల అజాగ్రత్తతో పాటు, తీవ్రమైన ప్రజా సమస్యను జిల్లా యంత్రాంగానికి నివేదించడంలో విఫలమైన ప్రభుత్వ నిఘా వర్గాల నిర్లక్ష్యంపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గారికి మెయిల్ ద్వారా వినతిపత్రం సమర్పించారు.?ఈ సందర్భంగా విశ్వ జంపాల గార్ల మండల కేంద్రంలో మంగళవారం నాడు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. గార్ల మండల కేంద్రంలోని అనేక వార్డుల్లో నల్లాల ద్వారా పాకురు పట్టిన మురికి నీరు వస్తుండగా, కొన్ని వార్డులలో అసలు తాగునీటి సప్లై పూర్తిగా నిలిచిపోయి ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని మండిపడ్డారు. కలుషిత నీటిని వాడటం వల్ల గ్రామంలో డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ఇప్పటికే ప్రజలు విష జ్వరాలతో హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 2న గ్రామసభలో ఖాళీ బిందెలతో మహిళలు, వివిధ పార్టీలు ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున నిరసన తెలిపినా స్థానిక అధికారుల్లో ఎలాంటి చలనం లేకపోవడం దారుణమన్నార

భారత్, అమెరికా ఎన్నికల వ్యవస్థపై

– ట్రంప్ కీలక వ్యాఖ్యలు

అమెరికా ఎన్నికల్లో ఓటరు గుర్తింపు, పౌరసత్వ నిబంధనలను కఠినతరం చేసేందుకు ప్రయత్నిస్తున్న డొనాల్డ్ ట్రంప్.. తక్షణమే 'సేవ్ అమెరికా యాక్ట్'ను ఆమోదించాల్సిన అవసరముందని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా భారత్, అమెరికా ఎన్నికల వ్యవస్థలపై కీలక వ్యాఖ్యలు చేశారు. "ఇటీవల భారత్ సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ ఎన్నికల నిర్వహణపై మా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గుర్తింపు కార్డు లేకుండా అమెరికాలో ఎన్నికలు ఎలా నిర్వహిస్తారన్నారు. భారత్‌లో 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 64.6 కోట్ల మంది ఓటర్లు పాల్గొన్నారు. కేవలం ఒకటి శాతం కంటే తక్కువ మంది మాత్రమే మెయిల్ ద్వారా ఓటు వేశారు. భారత్‌లో ప్రతి ఓటరు దగ్గర తప్పనిసరిగా చెల్లుబాటయ్యే ఫొటో గుర్తింపు కార్డు ఉంటుంది. ఎన్నికల నిర్వహణపై భారత్‌ను ఓ ఉదాహరణగా తీసుకోవాలి. వెంటనే 'సేవ్ అమెరికా యాక్ట్'ను ఆమోదించుకోవాలి" అని సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో డొనాల్డ్ ట్రంప్ పోస్టు చేశారు. అమెరికా ఎన్నికల్లో కఠిన



నిబంధనలు అమలు చేయాలని గత కొన్నాళ్లుగా ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో భారత్, అమెరికా ఎన్నికల విధానాలను నరిపోలున్నా.. తన వాదనలకు బలం చేకూర్చుకునేందుకు యత్నిస్తున్నారు.

ఎన్నికల సమయంలో పట్టుబడిన నల్లధనంపై ఏడాదిలోగా దర్యాప్తు పూర్తి చేయాలి



న్యూఢిల్లీ: ఎన్నికల్లో నల్లధనం ప్రభావం ప్రజాస్వామ్యానికి, చట్టబద్ధ పాలనా ప్రక్రియకు తీవ్ర ప్రమాదకరమని సుప్రీంకోర్టు హెచ్చరించింది. ఎన్నికల సమయంలో జప్తు చేసిన నల్లధనం, అక్రమార్జనలకు సంబంధించిన క్రిమినల్ కేసులపై సత్వరమే దర్యాప్తు జరగాలంటూ జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌ల ధర్మాసనం పలు మార్గదర్శకాలు జారీ చేసింది. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే బాహ్య అంశాలు ప్రజాస్వామ్య మూలతత్వాన్నే దెబ్బతీసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని తెలిపింది. ఎన్నికల సమయంలో నమోదయ్యే ఇటువంటి కేసుల్లో ఏడాదిలోపే అధికారులు దర్యాప్తు పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఆ గడువులోగా దర్యాప్తు పూర్తికాకపోతే కారణాలను రికార్డు చేసి ఎన్నికల కమిషన్‌కు తెలియజేయాలని పేర్కొంది.
2014 లోక్‌సభ ఎన్నికల సమయంలో బళ్లారిలో పట్టుబడిన భారీ నల్లధనానికి సంబంధించి కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన కేసులో ధర్మాసనం ఈ ఆదేశాలిచ్చింది. కుటుంబ సభ్యుడిని కోల్పోయిన బాధితులకు సత్వర విచారణను కోరే హక్కు ఉంటుందని, అది వారికెంతో విలువైన హక్కని సుప్రీం కోర్టు పేర్కొంది.

అప్పుడు గుహలు.. ఇప్పుడు బంకర్లు: ఉగ్రవాదుల కొత్త పన్నాగాలు..!

భద్రతా బలగాలకు చిక్కకుండా ఉగ్రవాదులు కొత్తకొత్త పన్నాగాలు పన్నుతున్నారు. ఉగ్రదాడులకు ముందు వారు దాక్కొనేందుకు గుహలకు బదులుగా బంకర్లను వాడుతున్నారు. జమ్మూకశ్మీర్ రాజౌరీలో సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు విస్తుపోయే విషయాలను గుర్తించారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఉగ్రవాదులు తాము నక్కే ప్రదేశాల విషయంలో మార్పులు చేసుకుంటున్నారు. తమ హైడవుట్స్‌గా గతంలో గుహలను ఉపయోగించుకున్న ఆ మూకలు.. అండర్‌గ్రౌండ్ బంకర్లను వాడుతున్నారు. గతేడాది కశ్మీర్ లోయలోని కుల్గామ్ అడవుల్లో నిర్వహించిన సెర్చ్ అండ్ కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు ఈ విషయాన్ని గుర్తించాయి. అవన్నీ తాత్కాలిక నిర్మాణాలు. భూమిని తవ్వి, దుంగలతో వాటిని నిర్మించుకున్నారు. చత్రు ప్రాంతంలో 12 వేల అడుగుల ఎత్తులో ఈ ఏడాది ప్రారంభంలో కూడా అలాంటి బంకర్ ఒకటి భద్రతా సిబ్బంది కంటపడింది. ఒకేసారి నలుగురు ఉండేంత విశాలంగా అది ఉంది. కొన్ని నెలల పాటు సరిపడా త్యావసరాలను అందులో నిల్వ చేసుకున్నట్లు బలగాలు వెల్లడించాయి. జోజి లా సొరంగ మార్గం పనులు పూర్తి ఉగ్రవాదులు గుహలు తాత్కాలిక బంకర్లకే పరిమితం కాకుండా దట్టమైన అడవుల్లో ఎక్కువ కాలం మన్నిక ఉండే పక్కా బంకర్ల నిర్మిస్తున్నారని భద్రతా వర్గాలు వెల్లడించాయి. ఎక్కువకాలం అజ్ఞాతంలో ఉండేందుకు వీలుగా, ఆశ్రయం కోసం స్థానికుల మీద ఆధారపడకుండా ఉండేలా అవి ఉపయోగపడనున్నాయి. ఉగ్రవాదులు నక్కారనే ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా మే 22 నుంచి సీఆర్‌పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు ఆపరేషన్ షెరువాలీ పేరిట రాజౌరీలోని అటవీ ప్రాంతంలో గాలింపుచర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఉగ్రమూకలకు, బలగాలకు మధ్య కాల్పులు జరిగాయి. ఆ తర్వాత ఉగ్రవాదులు దట్టమైన అడవిలోకి పారిపోయారు. రాజౌరీలోని



గంబీర్ ముగ్లన్, డొరిమల్ ప్రాంతంలో ఉన్న హైడవుట్‌లో ఆశ్రయం పొందుతూ ఉండొచ్చని భద్రతా సిబ్బంది అనుమానిస్తున్నారు. ఉగ్రవాదులు తాము నక్కే ప్రదేశాల విషయంలో మార్పులు చేసుకుంటున్నారు. తమ హైడవుట్స్‌గా గతంలో గుహలను ఉపయోగించుకున్న ఆ మూకలు.. అండర్‌గ్రౌండ్ బంకర్లను వాడుతున్నారు. గతేడాది కశ్మీర్ లోయలోని కుల్గామ్ అడవుల్లో నిర్వహించిన సెర్చ్ అండ్ కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు ఈ విషయాన్ని గుర్తించాయి. అవన్నీ తాత్కాలిక నిర్మాణాలు. భూమిని తవ్వి, దుంగలతో వాటిని నిర్మించుకున్నారు. చత్రు ప్రాంతంలో 12 వేల అడుగుల ఎత్తులో ఈ ఏడాది ప్రారంభంలో కూడా అలాంటి బంకర్ ఒకటి భద్రతా సిబ్బంది కంటపడింది. ఒకేసారి నలుగురు ఉండేంత విశాలంగా అది ఉంది. కొన్ని నెలల పాటు సరిపడా త్యావసరాలను అందులో నిల్వ చేసుకున్నట్లు బలగాలు వెల్లడించాయి. ఈ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా సకల సౌకర్యాలతో ఉన్న కాంక్రీట్ బంకర్‌ను గుర్తించి దానిని పేల్చివేశారు. ఈ అటవీ ప్రాంతంలో అలాంటివి మరికొన్ని ఉండొచ్చని అనుమానిస్తోన్న సిబ్బంది.. వాటికోసం గాలింపు కొనసాగిస్తున్నారు.

హార్మూజ్‌లో చమురు రవాణాకు 'సీక్రెట్ మిషన్'.. ట్రంప్ వెల్లడి



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మళ్లీ తీవ్రంగా మారాయి. అమెరికా దాడులకు ప్రతీకారంగా హార్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. కానీ, ఈ జలమార్గం తమ నియంత్రణలోనే ఉందని అగ్రరాజ్యం చెబుతోంది. ఈ పరిణామాల వేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. హార్మూజ్‌లో చమురు రవాణా కోసం తాము రహస్య ఆపరేషన్‌ను నిర్వహించినట్లు వెల్లడించారు. వైట్‌హౌస్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "మీకెవరికీ తెలియని ఓ విషయం చెబుతాను. మేం సీక్రెట్ మిషన్ చేపట్టి హార్మూజ్ మీదుగా
లక్షలాది బ్యారెళ్ల చమురు తరలించాం. ఈ విషయాన్ని ఇరాన్ కూడా ఇప్పుడే తెలుసుకుంటుంది. ఒక్క రాత్రే 22 నౌకలను తరలించాం. చిమ్మచీకట్లో లైట్లు లేకుండా రాడార్లకు చిక్కకుండా వాటిని సురక్షితంగా పంపించాం" అని అమెరికా అధ్యక్షుడు వివరించారు.
ం మళ్లీ భీకర దాడులు దీంతో ట్రంప్ వ్యాఖ్యలు గందరగోళానికి దారితీశాయి. అవి ఏ దేశ నౌకలు, ఎక్కడినుంచి వెళ్లాయన్న వివరాలపై కూడా స్పష్టత లేదు. ఈ క్రమంలోనే అమెరికా సీనియర్ మిలిటరీ అధికారి ఒకరు దీనిపై స్పందించారు. హార్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలకు అమెరికా ఎస్కార్ట్ ఇచ్చిన విషయాన్నే ట్రంప్ ప్రస్తావించినట్లు తెలిపారు. అగ్రరాజ్య మిషన్‌లో భాగంగా చమురు, వాణిజ్య నౌకలు హార్మూజ్‌ను దాటేందుకు అమెరికా గైడెడ్ నౌకలు భద్రత కల్పించినట్లు పేర్కొన్నారు. గత నెలలో దాదాపు 70 నౌకలకు యూఎస్ సెంట్రల్ కమాండ్ ఎస్కార్ట్‌గా వ్యవహరించినట్లు వార్తలు వచ్చాయి.

ట్రాన్స్ జెండర్ సవరణ చట్టం : హైకోర్టు విచారణలపై సుప్రీం స్టే



న్యూఢిల్లీ : ట్రాన్స్ జెండర్ సవరణ చట్టం–2026 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు విచారణలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ చట్టంపై పరస్పర విరుద్ధమైన తీర్పులను నివారించడానికి, పెండింగ్ లో ఉన్న అన్ని కేసులను సుప్రీంకోర్టుకు బదిలీ చేయాలని కోరిన కేంద్ర ప్రభుత్వ పిటిషన్ పై కూడా నోటీసు జారీ చేసింది. ఇప్పటికే సుప్రీంకోర్టులో ఇటువంటి పిటిషన్ ఒకటి పెండింగ్ లో ఉన్నప్పటికీ పలు హైకోర్టులు విచారణ చేపడుతున్నాయని ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్,జస్టిస్ వి.మోహన్ లతో కూడిన ధర్మాసనానికి వెల్లడించారు. ఈ చట్టం రాజ్యాంగ బద్ధతను సవాలు చేసే కేసులన్నీ ఒకే కోర్టులో విచారించాలన్న కేంద్రం అభ్యర్థనను అంగీకరించిన ధర్మాసనం బదిలీ పిటిషన్ పై నోటీసు జారీ చేసింది. రాజస్థాన్, ఢిల్లీ, కర్ణాటక, కేరళ హైకోర్టులో తదుపరి విచారణలను నిలిపివేయాలని ఆదేశాలిచ్చింది. అన్ని పిటిషన్ లను సుప్రీంకోర్టుకు బదిలీ చేయవచ్చని లేదా వాటిని ఏకీకృతం చేసి ఒకే హైకోర్టుకు అప్పగించవచ్చని కూడా ధర్మాసనం సూచించింది. కోర్టు సాధారణ కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాక, జూలైలో ఈ అంశంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది.

గనుల తవ్వకాలు : పర్యావరణ ధ్వంసం

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 4వ తేదీన అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని 2005లో ప్రారంభించింది. యుద్ధాలు, సాయుధ పోరాటాలు ముగిసిన తర్వాత కూడా భూమిలో మిగిలి పోయిన మందు పాతరలు, పేలుడు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం. అంతే కాకుండా, వీటిని నిర్మూలించ డానికి జరుగుతున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం, బాధితులకు సహాయం అందించడం కూడా ఈ దినోత్సవం లక్ష్యాలలో ముఖ్యమైనవి. యుద్ధాలు ముగిసిన తరువాత కూడా మందుపాతరలు ఒక పెద్ద సమస్యగా మిగిలి పోతాయి. ఇవి పొలాలు, రహదారులు, నివాస ప్రాంతాలు ఇలా ఎక్కడైనా ఉండవచ్చు. వీటి గురించి తెలియని సామాన్య ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, రైతులు, పేదవారు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. మందు పాతర పేలినప్పుడు ప్రాణనష్టం జరగవచ్చు లేదా శాశ్వత వైకల్యం సంభవించవచ్చు. అంతే కాకుండా, ఇది దేశాల ఆర్థికాభివృద్ధికి కూడా ఆటంకం కలిగిస్తుంది. వ్యవసాయ భూములు నిరుపయోగంగా మారతాయి, రవాణా వ్యవస్థ స్తంభించి పోతుంది, ప్రజలు భయంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం ప్రధాన లక్ష్యాలలో...మందు పాతరల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, మందు పాతరల నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ప్రాజెక్టులకు ఆర్థికంగా, ఇతర విధాలుగా మద్దతు అందించడం, మందు పాతరల బాధితులకు అవసరమైన వైద్య సహాయం, మానసిక మద్దతు, పునరావాస సౌకర్యాలు కల్పించడం, మందు పాతరల సమస్య యొక్క తీవ్రతను తెలియ జేయడం, దీని పరిష్కారానికి అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడం. ఈ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజ సంస్థలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తాయి. వీటిలో కొన్ని ముఖ్యమైనవి... మందు పాతరల ప్రమాదాల గురించి అవగాహన కల్పించే ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనకు సంబంధించిన విషయాలపై చర్చాగోష్ఠులు సెమినార్లు ఏర్పాటు చేయడం. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనలో పాల్గొనే వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం. మందు పాతరల బాధితులకు మానసిక మరియు వైద్య సహాయం అందించడం, వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం. మందుపాతరల సమస్యపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి మీడియా ప్రచారం నిర్వహించడం.భారత దేశంలో కూడా సరిహద్దు ప్రాంతాలలో మందు పాతరల సమస్య ఉంది. భారత సైన్యం ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడంలో కీలకమైన పాత్ర పోషిస్తోంది. అయితే, ఈ సమస్య తీవ్రతను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. మందు పాతరల గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది ప్రమాదాల బారిన పడుతున్నారు.
గనుల నుండి వెలువడే వ్యర్థ పదార్థాలు నేల, నీరు, గాలిని కలుషితం చేస్తాయి. దీనివల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. అంతే కాకుండా, గనుల కోసం అడవులను నరకడం వల్ల వన్య ప్రాణులు వాటి ఆవాసాలను కోల్పోతాయి. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. కాబట్టి, గనుల తవ్వకం విషయంలో పర్యావరణ హిత విధానాలను అనుసరించడం, కార్మికుల భద్రతను నిర్ధారించడం చాలా ముఖ్యం. అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం కేవలం ఒక రోజుకు మాత్రమే పరిమితం కాకూడదు. జీవ వైవిధ్యానికి నష్టం వాటిల్లుతుంది. గనులలో పనిచేసే కార్మికులకు కూడా ఆరోగ్య సమస్యలు మరియు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం ప్రధాన లక్ష్యాలలో...మందు పాతరల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, మందు పాతరల నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ప్రాజెక్టులకు ఆర్థికంగా, ఇతర విధాలుగా మద్దతు అందించడం, మందు పాతరల బాధితులకు అవసరమైన వైద్య సహాయం, మానసిక మద్దతు, పునరావాస సౌకర్యాలు కల్పించడం, మందు పాతరల సమస్య యొక్క తీవ్రతను తెలియ జేయడం, దీని పరిష్కారానికి అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడం. ఈ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, స్వచ్ఛంద నంస్థలు, పౌర నమాజ నంస్థలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తాయి. వీటిలో కొన్ని ముఖ్యమైనవి... మందు పాతరల ప్రమాదాల గురించి అవగాహన కల్పించే ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనకు సంబంధించిన విషయాలపై చర్చాగోష్ఠులు సెమినార్లు ఏర్పాటు చేయడం. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. కాబట్టి, గనుల తవ్వకం విషయంలో పర్యావరణ హిత విధానాలను అనుసరించడం, కార్మికుల భద్రతను నిర్ధారించడం చాలా ముఖ్యం.
అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం కేవలం ఒక రోజుకు మాత్రమే పరిమితం కాకూడదు. మందు పాతరల సమస్య తీవ్రతను గుర్తించి, దీనిని నిర్మూలించ డానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి. బాధితులకు సహాయం అందించడానికి ముందుకు రావాలి. భవిష్యత్ తరాలకు సురక్షితమైన ప్రపంచాన్ని అందించడమే మనందరి లక్ష్యం.

వరల్డ్ వైడ్ వెబ్‌తో ప్రపంచమే కుగ్రామం!

ప్రపంచ మానవాళి అంతర్జాలంతో అనుసంధానం అయ్యింది. 1989లో కంప్యూటర్ శాస్త్రవేత్త టిమ్ బెర్నర్స్-లీ విప్లవాత్మకమైన "వరల్డ్ వైడ్ వెబ్ (డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ)"ను ప్రతిపాదించడం, ఆగష్టు 1991లో ప్రజలకు అందుబాటులోకి రావడం, 1993 నుంచి ఉచితంగా యాక్సెస్ చేయవచ్చని వెల్లడించడం ఓ అద్భుత అంశం. డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ రాకతో ప్రపంచం మన చేతి వేళ్ల దరికి చేరింది. అపారమైన జ్ఞానం మన ముంగిట నిలిచింది. కేవలం ఒక్క క్లిక్‌తో కావలసిన సమాచారం మన కళ్ల ముందు ప్రత్యక్షం అవుతున్నది. మానవాళిని అనుసంధానించే ఇంటర్నెట్, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ పోషిస్తున్న పాత్ర అనన్యసామాన్యం. సోషల్ మీడియా వేదికలు, సమాచార సేకరణ, నైపుణ్య వికాసం, వినోద పరిశ్రమ, ఈ-వ్యాపారాలు, హైపర్ టెక్స్ట్, గ్రాఫిక్స్, ఆడియో వీడియో, మల్టీ మీడియా, ఆన్‌లైన్ అద్భుతాలు లాంటి ప్రయోజనాలు సుసాధ్యం కావడానికి డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ పాత్ర అద్వితీయం. ఈ అత్యాధునిక ఆవిష్కరణను ప్రచారం చేయడానికి, వెబ్ ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి ఏటా 01 ఆగష్టున అధికారికంగా "ప్రపంచ వరల్డ్ వైడ్ వెబ్ దినోత్సవం" లేదా "ప్రపంచ వెబ్ దినోత్సవం" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ వెబ్ దినోత్సవం–2026 ఇతివృత్తంగా "ఎనర్జీ–అవేర్ వెబ్ అండ్ ఏఐ సిస్టమ్స్ ఫర్ సస్టేనబులిటీ" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ ఆవిష్కరణతో ప్రపంచ మానవాళికి సమాచార వితరణ, వాణిజ్యం, జ్ఞాన సమపార్జన లాంటివి చాలా తేలిక అయిపోయాయి. 1991 – 2004 మధ్య వెబ్ 1.0 వర్షన్ ఉండడం, నేడు వెబ్ 2.0 వర్షన్ వాడుకలో ఉన్నది. ఆధునిక మానవుడు వెబ్, అంతర్జాల వలయంలో మునిగి తేలుతున్నాడు. స్మార్ట్‌ఫోన్ రాకతో అతి సామాన్యుల ముంగిట్లో కూడా ఇంటర్నెట్ ప్రవేశించింది. మితిమీరిన వాడకంతో ఇంటర్నెట్ దురలవాటు బారిన కూడా యువత, పిల్లలు పడడం చూస్తున్నాం. అంతర్జాల రాకతో విశ్వ విజ్ఞానం మన అరచేతిలో ఇమిడి పోయింది. అంతర్జాలంతో అసంఖ్యాక ప్రయోజనాలు ఉన్నప్పటికీ దాని పట్ల జాగ్రత్తగా ఉండని యెడల పలు ప్రమాదకర నష్టాలు కూడా మన అనుభవంలోకి వస్తున్నాయి. అంతర్జాలాన్ని వినియోగిస్తున్న నెటిజెన్లు పలు సందర్భాల్లో ప్రతికూల అనుభవాలు, సైబర్ బుల్లీయింగ్, తిట్ల దండకాలు, అక్రమ వినియోగాలు, అసభ్యకర అవమానకర మాటలను వినవలసి వస్తున్న వేళ సురక్షిత ఇంటర్నెట్ పట్ల అవగాహన కల్పించాల్సిన అగత్యం ఏర్పడింది. అంతర్జాలం వాడడం తప్పనిసరి అవుతున్న దాని పట్ల కనీస పరిజ్ఞానం, తగు జాగ్రత్తలు తీసుకోవడం కనీస అవసరం అవుతున్న వేళ ఇంటర్నెట్‌ను సురక్షితంగా వినియోగించుకునే మార్గాలను అవగాహన పరచడానికి 2004 నుంచి ప్రతి ఏట 10 ఫిబ్రవరిన ప్రపంచ దేశాలు "సురక్షిత అంతర్జాల దినం" లేదా "సేఫర్ ఇంటర్నెట్ డే" కూడా పాటించడం ఆనవాయితీగా మారింది. నేటి సమాజంలో విద్యాలయాలు, కుటుంబాలు, బంధు మిత్రులు, సహచర వర్గాలు, పౌర సమాజాల్లో సురక్షితంగా అంతర్జాలాన్ని ఎలా వినియోగించాలో ప్రజలకు, విద్యార్థులకు తెలుపవలసిన అవసరం వచ్చింది. ఆన్‌లైన్‌లో గౌరవంగా మాట్లాడడం, సత్ప్రవర్తనతో వినియోగించడం, సహానుభూతి ప్రదర్శించడం, హానికరమైన చర్యలకు దూరంగా ఉండడం లాంటివి మనం ఆచరణలో పెట్టాలి. సురక్షిత అంతర్జాల దినం–2026 ఇతివృత్తం గా "అందరు కలిసి సురక్షిత అంతర్జాలాన్ని నిర్మించుకుందాం" అనబడే అంశాన్ని తఈసుకున్నారు. డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ, అంతర్జాల విచక్షణార హిత వాడకంతో అనేక ప్రమాదకర పరిస్థితులు ఎదురు అవుతున్నాయి. వ్యక్తిగత సమాచారాన్ని దోచేసి వేధించడం లాంటి పలు అంశాల పట్ల తగు జాగ్రత్తగా ఉండడం అనివార్యం అయ్యింది.

‘వారణాసి’ నెక్ట్స్ షెడ్యూల్‌పై హింట్ ఇచ్చిన ప్రియాంక చోప్రా





సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం ‘వా రణాసి’పై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో పాన్ వరల్డ్ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రం ప్రస్తుతం జార్జియాలో కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంటోంది. ఈ యాక్షన్ అడ్వెంచర్ డ్రామాలో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కీలక పాత్రలో నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. అలాగే ప్రకాష్ రాజ్, ఆర్. మాధవన్ వంటి అగ్ర నటులు ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం సినిమాకు మరింత బలం చేకూరుస్తోంది. ఇటీవల ప్రియాంక చోప్రా నటించిన హాలీవుడ్ చిత్రం ‘ది బ్లఫ్’ను చూసిన మహేష్ బాబు, ఆమె నటనపై ప్రశంసలు కురిపించారు. దీనికి ప్రియాంక “సీ యూ సూన్ ఇన్ అంటార్కిటికా” అంటూ రిప్లై ఇవ్వడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశమై ంది. ఈ కామెంట్‌తో ‘వారణాసి’ నెక్ట్స్ షెడ్యూల్ అంటార్కిటికాలో జరగనుందనే ఊహాగానాలు మొదలయ్యాయి. విభిన్నమైన లొకేషన్లు, భారీ విజువల్స్ రాజమౌళి సినిమాల ప్రత్యేకత అన్న విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికే జార్జియా అడవుల్లో యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. ఇప్పుడు అంటార్కిటికా షెడ్యూల్ ఉంటే, అది భారతీయ సినీ చరిత్రలో అరుదైన ఘట్టంగా నిలిచే అవకాశముంది. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ నిర్మిస్తున్నారు. కథను ప్రముఖ రచయిత విజయేంద్ర ప్రసాద్ అందించగా, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం సమకూరుస్తు న్నారు. విజువల్ ఎఫెక్ట్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, భారీ యాక్షన్ సీక్వెన్స్‌లతో ఈ చిత్రాన్నిఐమ్యాక్స్ అనుభూతిని ఇచ్చేలా రూపొందిస్తున్నారని సమాచారం.‘వారణాసి’ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో ఏప్రిల్ 7,న విడుదల చేయాలని చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

రాజమౌళి–మహేష్ బాబు కాంబినేషన్ కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంతర్జాతీయ స్థాయిలో కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే జార్జియా షెడ్యూల్ ముగిసిన తర్వాత అంటార్కిటికాలో చిత్రీకరణ ఉంటుందా? అన్న ఉత్కంఠ అభిమానుల్లో నెలకొంది. మొత్తానికి ‘వారణాసి’ ఇండియన్ సినిమా స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళ్లే ప్రాజెక్ట్‌గా మారుతుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.




ఆ రాళ్లను తేలిగ్గా తీసుకోకండి..

గాల్‌బ్లాడర్ స్టోన్స్ వీటినే వాడుక భాషలో పిత్తాశయ రాళ్లు అంటారు. ఈ పిత్తాశయం అనేది కాలేయం కింది భాగంలో ఉంటుంది. కాలేయం నుంచి పైత్య రసం పిత్తనాళం ద్వారా చిన్న పేగుకు చేరుతుంది. దీనినే కామన్ బైల్‌డక్ అంటారు. అంతేకాకుండా పిత్తాశయంలోని పైత్యరసం ఖాళీ అయినప్పుడు అది కూడా పిత్తనాళం ద్వారానే చిన్న పేగుకు చేరుతుంది. ఈ క్రమంలో పిత్తాశయంలో లేదా పిత్తనాళంలో రాళ్లు ఏర్పడుతుంటాయి. అయితే పిత్తనాళంలో రాళ్లు ఏర్పడటం అనేది అరుదుగా చూస్తుంటాం. ఈ పిత్తాశయంలో, పిత్తనాళంలో ఏర్పడే రాళ్లు, వాటితో తలెత్తే సమస్యలు, లక్షణాలు, నిర్ధారణ, చికిత్సా పద్ధతులను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

అధిక బరువు, ఊబకాయంతో సతమతమయ్యే వాళ్లలో గాల్‌బ్లాడర్ స్టోన్స్ ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. అంతేకాకుండా హార్మోన్ల మార్పిడి వల్ల పురుషుల్లో కన్నా మహిళల్లో ఎక్కువగా ఈ సమస్య తలెత్తుతుంది. అలాగే డయాబెటిస్ రోగుల్లో కూడా గాల్‌బ్లాడర్ స్టోన్స్ ఏర్పడే ప్రమాదం ఉంటుంది. అయితే 80 నుంచి 90 శాతం వరకు పిత్తాశయంలోని రాళ్లు సైలెంట్‌గా ఉంటాయి. అంటే వీటి వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉండవు. ఏదైనా ఇతర అనారోగ్య సమస్యల కోసం అల్ట్రాసౌండ్ స్కాన్ చేసినపుడు గాల్‌బ్లాడర్ స్టోన్స్ ఉన్నట్లు బయటపడుతుంటాయి. అయితే పిత్తాశయ రాళ్ల వల్ల పెద్ద సమస్యలు ఉండవు. అందుకని వీటికి పెద్దగా చికిత్స తీసుకునే అవసరం ఉండకపోవచ్చు.

అలాంటి సందర్భంలో..: 10 0 శాతం మందిలో కొన్నిసార్లు పిత్తాశయంలోని రాళ్ల వల్ల ఇన్‌ఫ్లమేషన్ గానీ, ఇన్‌ఫెక్షన్ గానీ తలెత్తుతుంది. దీనివల్ల ఉదరం పైభాగంలో భరించలేని నొప్పి వస్తుంది. కామెర్లు రావడం, చలిజ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాంటి సందర్భంలో అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయించాలి. ఈ స్కానింగ్ ద్వారా గాల్‌బ్లాడర్ స్టోన్స్ ఉన్నట్లు నిర్ధారణ జరిగితే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఇలా తీవ్రమైన నొప్పికి కారణమయ్యే పరిస్థితినే వైద్య పరిభాషలో ‘అక్యూట్ కాలిక్యులస్ కోలిస్సిట్కస్టెటిస్’ అంటారు. ఇది ఒక మెడికల్ ఎమర్జెన్సీ. ఇలాంటి సందర్భంలో వెంటనే శస్త్రచికిత్స జరిపి, రాళ్లను తొలగించాల్సి ఉంటుంది.


రాళ్లు ఏర్పడితే..: పిత్తాశయంలో ఉన్న రాళ్లు కొన్నిసార్లు పిత్తనాళంలోకి అడ్డుగా పడిపోవచ్చు. దీనినే కామన్ బైల్‌డక్ స్టోన్ (సీబీడీ) అంటారు. ఇలాంటి సమయంలో రోగికి తీవ్రమైన నొప్పి లేదా కామెర్లు (జాండీస్) రావడం జరుగుతుంది. అంతేకాకుండా ‘అక్యూట్ ప్యాంక్రియాటైటిస్’ అనే జబ్బు కూడా వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇది కూడా ఒక మెడికల్ ఎమర్జెన్సీ. కొన్ని సందర్భాలలో ఇది ప్రాణాంతకంగా మారవచ్చు. అందుకని సకాలంలో శస్త్రచికిత్స చేయడం చాలా అవసరం. లేకపోతే ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది.



చికిత్స ఎప్పుడు, ఎవరికి..?: పిత్తాశయ రాళ్లకు అన్ని సందర్భాలలో శస్త్రచికిత్స అవసరం లేదు. కానీ, డయాబెటిస్ రోగులు, ప్రెగ్నెన్సీకి ప్లాన్ చేసుకునే మహిళలు గాల్‌బ్లాడర్ స్టోన్స్ ఉంటే వెంటనే శస్త్రచికిత్స చేయించుకోవడం ఉత్తమం. లేకపోతే అది తీవ్ర పరిణామాలకు దారి తీయవచ్చు. పిత్తాశయ రాళ్ల వల్ల నొప్పి వచ్చినప్పుడు ఏ మాత్రం అశ్రద్ధ చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. మందుల వల్ల గాల్‌బ్లాడర్ స్టోన్స్ (పిత్తాశయంలోని రాళ్లు) గానీ, కామన్ బైల్‌డక్ స్టోన్స్ (పిత్తనాళం రాళ్లు) గానీ కరగకపోవచ్చు. అందుకని ఈ రాళ్లను తొలగించడానికి శస్త్రచికిత్స ఒక్కటే మార్గం. పిత్తాశయంలోని రాళ్ల వల్ల 80 నుంచి 90 శాతం వరకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉండవు. ఏ విధమైన లక్షణాలు, సమస్యలు లేనంత వరకు పిత్తాశయంలోని రాళ్ల కోసం చికిత్స అవసరం పడకపోవచ్చు. కానీ, పిత్తనాళంలో ఉన్న రాళ్ల విషయంలో మాత్రం చికిత్స తప్పనిసరి. వాటివల్ల ఎలాంటి సమస్య లేనప్పటికీ ఎప్పటికైనా కామెర్లు, జ్వరం, ప్యాంక్రియాటైటిస్ సమస్యలు పొంచి ఉంటాయి.

లక్షణాలు: కామెర్లు రావడం, చలి జ్వరం, కడుపులో భరించలేని నొప్పి రావడం,. నిర్ధారణ పద్ధతులు: పిత్తాశయంలోని రాళ్లను లేదా పిత్తనాళంలో ఉన్న రాళ్లను గుర్తించడానికి అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షలు చేస్తారు. ఎంఆర్ సీపీ ద్వారా కూడా ఈ రాళ్లను నిర్ధారించవచ్చు. చికిత్సా పద్ధతులు: ఎండోస్కోపి శస్త్రచికిత్స పద్ధతి (ఈఆర్‌సీపీ)ద్వారా పిత్తనాళంలో ఉన్న రాళ్లను తొలగించడం ఉత్తమం. ఇది అడ్వాన్స్ శస్త్రచికిత్స. గతంలో ఓపెన్ సర్జరీ ద్వారా చేసేవారు. ఓపెన్, ల్యాపరోస్కోపీ సర్జరీల కంటే ఈఆర్‌సీపీ పద్ధతిలో చాలా సులభమైన పద్ధతి. కాగా, పిత్తనాళంలోని రాళ్లను తీసిన తరువాత పిత్తాశయం సర్జరీ కూడా చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే పిత్తాశయంలోని రాళ్లు మళ్లీ పిత్తనాళంలోకి పడిపోయే అవకాశం ఉంటుంది. అందుకని పిత్తాశయంలోని రాళ్లను పూర్తిగా తొలగిస్తే, పిత్తనాళంలో మళ్లీ రాళ్లు ఏర్పడే అవకాశం ఉండదు. కీహోల్ పద్ధతి ద్వారా పిత్తాశయంలోని రాళ్లను తొలగించడం జరుగుతుంది.


కొత్త ప్రయాణం త్వరలో ప్రారంభం కాబోతున్నది



‘కాంతార’ ఫేమ్ డైరెక్టర్, హీరో రిషబ్ శెట్టి.. ఇటీవల ‘రిషబ్ శెట్టి ఫిల్మ్స్ సంస్థ’ కొత్త సినిమా కోసం కొత్త నటినటుల నుండి దరఖాస్తులు కోరుతూ ఓపెన్ కాస్టింగ్ కాల్ ప్రకటించిన విషయం తెలిసిందే. ‘రిషబ్ శెట్టి ఫిల్మ్స్’ వారి ఈ ఉత్సాహభరితమైన కొత్త ప్రాజెక్ట్‌లో భాగమయ్యేందుకు మేము కొత్త ప్రతిభావంతుల కోసం చూస్తున్నాము. రండి, ఈ ప్రయాణంలో భాగం అవ్వండి’ అంటూ ప్రకటించిన కాస్టింగ్ కాల్‌కు విపరీతమైన రెస్పాన్స్ రావడంతో.. తాజాగా ఆడిషన్స్ వీడియో పంచుకున్నాడు రిషబ్ శెట్టి. ‘నేను నిర్మిస్తున్న ఒక కొత్త ప్రయాణం త్వరలో ప్రారంభం కాబోతోంది.. ఆడిషన్స్‌కు హాజరై, ఈ ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. అంత పెద్ద సంఖ్యలో వచ్చి, మీ ప్రతిభను, ఉత్సాహాన్ని పంచుకున్నందుకు చాలా ధన్యవాదాలు. నేను నిర్వహించిన కాస్టింగ్ కాల్‌కు లభించిన స్పందన, ఉత్సాహం నిజంగా అద్భుతమైనది. ఎంతో ప్రతిభావంతులైన వారు తమ కలలు, అభిరుచితో ముందుకు రావడం చాలా ప్రత్యేకమైన విషయం. ఆడిషన్స్ మొదటి రౌండ్ పూర్తైంది. ఈ ప్రయాణంపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు’ అంటూ ఆడిషన్స్‌కు వచ్చిన సామాన్యుల వీడియోను షేర్ చేసుకున్నాడు రిషబ్ శెట్టి.

యువగుండెను కాపాడుకుందాం...

మన కళ్లముందున్న యువతరం చూసేందుకు ఆరోగ్యంగా, ఫిట్‌గా కనిపించినా.. అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలిపోతున్నారు. భారత్‌లో 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయసు వారిలో నెలకొన్న ఈ ప్రమాదంపై 0 5లో ఎయిమ్స్–ఐసీఎంఆర్ కలిసి చేపట్టిన అధ్యయనంలో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. యువతలో సంభవిస్తున్న ఆకస్మిక మరణాల్లో 4 .6 శాతం గుండె సంబంధిత సమస్యలే కారణమని ఈ పరిశోధన వెల్లడించింది. చాలామంది యువకులు తాము ఆరోగ్యంగా ఉన్నామని, తమకు ఎలాంటి లక్షణాలు లేవని భావిస్తుంటారు. బయటికి ఆరోగ్యంగా కనిపించడం అంటే గుండె సంపూర్ణంగా పనిచేస్తున్నదని అర్థం కాదు. చాలా సందర్భాలలో ముప్పు కారకాలను ప్రాథమిక దశలో గుర్తించకపోవడమే ప్రమాదాలకు దారితీస్తున్నది. మన గుండెలో తెలియని చర్యలు అనేకం జరుగుతుంటాయి. అందు లో ఒకటే ఈ ఏఎస్‌సీవీడీ. ధమనుల్లో కొవ్వు, కొలె(స్టాల్ పేరుకుపో వడాన్ని ‘అథెరోస్క్లెరోటిక్ కార్డియోవాసులర్ డిసీజ్’ (ఏఎస్‌సీవీడీ) అంటారు. ఇది చాలా నెమ్మదిగా జరిగే ప్రక్రియ. 50 శాతం కంటే తకువ బ్లాకేజీలు ఉన్నప్పుడు శరీరంలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. 70 శాతం దాటితేనే విశ్రాంతి తీసుకునే సమయంలో కూడా గుండె నొప్పి లక్షణాలు బయట పడతాయి. అప్పటివరకు ఆరోగ్యంగా ఉన్న యువకుడిలో ఒకసారిగా ఈ కొవ్వు నిల్వలు చిట్లిపోతే అది తీవ్రమైన గుండెపోటుకు దారితీస్తుంది. మారుతున్న జీవనశైలి కారణంగానే యువతలో ఈ ముప్పు పెరుగుతున్నది. వాటిల్లో ధూమపానం, ఈ–సిగరెట్లు, మాదకద్రవ్యాల వాడకం, విపరీతమైన ఒత్తిడి ప్రధానమైనవి. శారీరక శ్రమ లేకపోవడం, ఊబకాయం, జంక్ ఫుడ్, మితిమీరిన మద్యపానం లాంటి చెడు అలవాట్లు మన గుండెకు చిల్లులు పెడుతున్నాయి. ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, ఒత్తిడి లేని జీవితం, సకాలంలో ఆరోగ్య పరీక్షలు.. ఇవే మీ గుండెను భద్రంగా ఉంచే ఆయుధాలు.



వన్స్‌మోర్.. అల్లు అర్జున్‌తో ‘బుట్టబొమ్మ’ రొమాన్స్..!



టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ ప్రస్తుతం రాకా సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఇదిలా ఉంటే మరోవైపు తమిళ దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చేశాడు. AA 3గా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్ అయ్యేలా చేస్తోంది. పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డే ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందట. పూజా హెగ్డే ఇప్పటికే బన్నీతో కలిసి దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో సినిమాల్లో నటించింది. సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసిన ఈ బుట్టబొమ్మ మరోసారి అల్లు అర్జున్‌తో నటించబోతుందన్న వార్తను మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు, ఫాలోవర్లు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. ప్రస్తుతం AA 3 ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. అల్లు అర్జున్ నటిస్తోన్న రాకా షూటింగ్ పూర్తయిన తర్వాత ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. గతేడాది రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది. విజయ్‌తో నటించిన జయనాయగన్ విడుదలకు రెడీ అవుతోంది. తెలుగులో దుల్కర్ సల్మాన్ DQ41లో హీరోయిన్‌గా నటిస్తోంది. మరోవైపు తమిళంలో నటిస్తోన్న కాంచన 4 చిత్రీకరణ దశలో ఉంది.

కాఫీకే ఓ టైముంది!

కాఫీ తాగడం.. ఆరోగ్యానికి మంచిదే! కానీ, ఎప్పుడు తాగుతున్నాం? ఎంత తాగుతున్నాం? అనేది కూడా ముఖ్యమని అంటున్నారు అమెరికా పరిశోధకులు. గుండె, శరీరం మీద కెఫీన్, కాఫీ తాగే సమయం చూపించే ప్రభావాలపై ఓ పరిశోధన జరిగింది. అమెరికా నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేషన్ సంస్థ.. దాదాపు పదేండ్లపాటు ఈ అధ్యయనం నిర్వహించింది. ఇందులో పాల్గొన్నవారు రోజుకు కనీసం ఒక్కసారైనా తీసుకునే ఆహారం, పానీయాలను క్షుణ్ణంగా పరిశీలించింది. సర్వే సమయంలో సంభవించిన మరణాలను, వాటి కారణాలను నమోదు చేసింది. ఆయా డేటాలను విశ్లేషించి.. ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. వీరిలో 5 శాతం మందికి కాఫీ తాగేఅలవాటు ఉంది. అందులోనూ 36 శాతం మంది ఉదయం మాత్రమే కాఫీ తాగుతుండగా.. మిగిలిన 16 శాతం మంది రోజులో అనేకసార్లు కాఫీ తాగుతారని చెప్పారు.

అయితే, కాఫీ తాగనివారితో పోలిస్తే.. ఉదయంపూట కాఫీ తాగేవారికి ఏ కారణంతోనైనా మరణం సంభవించే ముప్పు 16 శాతం, గుండెజబ్బు తోమరణించే ముప్పు 31శాతం తక్కువగా ఉంటున్నట్టు తేలింది. అయితే,రోజంతా రెండుమూడు సార్లు కాఫీ తాగేవారిలో ఇలాంటి ప్రయోజనాలేవీ కనిపించలేదని పరిశోధకులు వెల్లడించారు. మధ్యాహ్నం, సాయంత్రం కాఫీ తాగేవారిలో జీవ గడియారం క్రమం తప్పుతుందనీ, మెలటోనిన్ వంటి హార్మోన్ల మోతాదులు అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. ఫలితంగా ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీసి.. రక్తపోటు, గుండెజబ్బు ముప్పు పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.



Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com